CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



## అమెరికా అనూహ్య నిర్ణయం..

### ఇజ్రాయెల్ సెటిలర్లపై ఆంక్షలు

వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనావాసులపై హింసకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ సెటిలర్లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది.

వాషింగ్టన్: వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిలర్లపె అమెరికా ఆంక్షలు విధించింది. పాలస్తీనావాసులపై పెరుగుతున్న హింస నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు గురువారం అధ్యక్షుడు బైడెన్ ఉత్తర్వులు జారీ చేశారు. మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు చెందిన పౌరులపై అగ్రరాజ్యం ఇలా అనూహ్య చర్యలు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

2వ పేజీలో...



- ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
-పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
- పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
- అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
- అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
- ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
- ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం

త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు



## ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

2వ పేజీలో...

ఇంద్రవెల్లి యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని పగడొడతామన్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. అరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు నెలలకో, అరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగోడతామని హెచ్చరించారు. అ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇంద్రవెల్లి సభలో బీఅర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మూడు, అరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారని.. అలాంటి వాళ్లను ఊర్లలో వేప చెట్టుకు కట్టి కోదండం వేసి కొట్టాలని పిలుపునిచ్చారు.





## తమిళనాట మరో ప్రాంతీయపార్టీ

2వ పేజీలో...

### రాజకీయ అరంగేట్రం చేసిన హీరో విజయ్ తమిళ వేట్రి కజగమ్ పేరుతో పార్టీ ప్రకటన

చెన్నై, : తమిళనాట మరో సినీహీరో రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నారు. ఏకంగా పార్టీని ప్రకటించి రాకీయాల్లోకి రాబోతున్నారు. తమిళగ వేట్రి కజగమ్ -టీవీపీ పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు.. విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వేట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం.యితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విజయ్ స్పష్టం చేశారు. అంతే కాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026 లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలే అని ఈ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. అ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు అయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ అయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు.



## గడిచిన 20 గంటలుగా జార్ఖండ్‌లో ఏం జరుగుతోంది

### ఎంపీ కేశవ రావు

న్యూఢిల్లీ: భూ కుంభకోణంకు సంబంధించిన మనీల్యాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని విపక్షాలు ఇవాళ రాజ్యసభలో లేవనెత్తారు. సీఎం రాజీనామా చేస్తే, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శూన్యత ఏర్పడరాదు అని బీఆర్ఎస్ నేత డాక్టర్ కే కేశవ రావు తెలిపారు. తదుపరి చర్యలు చేపట్టే వరకు అయన్నే సీఎంగా కొనసాగించాలన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తం చేశారు. గడిచిన 20 గంటల నుంచి జార్ఖండ్‌లో ఏం జరుగుతోందని కేశవ రావు ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం జార్ఖండ్‌లో ప్రభుత్వం ఉండాలని అయన పేర్కొన్నారు. సోరెన్ అరెస్టును ఖండిస్తూ మరో వైపు ఇండియా కూటమికి చెందిన ఎంపీలు కూడా నినాదాలు చేశారు. ఆ కూటమిలో ఉన్న ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. జార్ఖండ్‌లో తీవ్రమైన అవినీతి జరిగిందని, ఇది కేవలం సోరెన్ అరెస్టుకు చెందిన విషయం కాదు అని పీయూష్ మిశ్రా తెలిపారు.




2వ పేజీలో...

## ఎప్పటికైనా తెలంగాణకు బిఆర్ఎస్సే దిక్కు



## నాగోబాను దర్శించుకున్న సిఎం, మంత్రులు

### రేవంత్ తదితరులకు మెస్రం వంశీయుల స్వాగతం

2వ పేజీలో...



## మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో చుక్కెదురు

### అరెస్ట్‌పై హైకోర్టును ఆశ్రయించాలని సూచన

2వ పేజీలో...

న్యూఢిల్లీ, : మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాలు చేసిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. అయన పిటిషన్‌ను కొట్టివేస్తూ శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని, హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం మధ్యాహ్నం అయన్ని అరెస్ట్ చేసింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.600 కోట్ల భూకుంభకోణానికి పాల్పడి అక్రమంగా సంపాదించిన డబ్బును విదేశాలకు తరలించినట్లు ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో అయనపై కేసు నమోదు చేసింది.

## యథారాజా తథా ప్రజా



2వ పేజీలో...

### జగన్ బాటలో పోలీసులు: లోకేశ్

అమరావతి యదార్థవాది ప్రతినిది ఫిబ్రవరి2: అర్థిక నేరాల్లో అరితేరిన జగన్ ముఖ్యమంత్రి కావడంతో కొంతమంది పోలీసులు స్మగ్లర్లు, కిడ్నాపర్లు, దొంగలుగా మారుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందని



8వ పేజీలో...

## పదేళ్లయినా హోదాలేదు

పాల్గొన్నారు. నాగోబా జాతర నిర్వహణకు ఇప్పటికే నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. రూ. 6 కోట్లతో నాగోబా అలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం రూ.5 కోట్లతో నిర్మించిన అలయ గోపురానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఏడాది నాగోబా జాతర ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతుంది. పుష్యమాస పౌర్ణమి నుంచి జాతర సందడి మొదలవుతుంది. ప్రతి యేటా పుష్యమాస అమావాస్య అర్ధరాత్రి నాగదేవతకు పవిత్ర గోదావరి నదీ జలాభిషేకతంతో జాతర ప్రారంభం అవుతుంది. మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి కలమడుగు వరకు పాదయాత్రగా వెళ్లి గోదావరి నీళ్లు తీసుకొచ్చి నాగదేవతకు అభిషేకం చేస్తారు. ఐదు రోజులు వైభవంగా జరిగే ఈ జాతరలో మూడో రోజు నిర్వహించే దర్బార్ చాలా ప్రత్యేకమైనది.

## యథారాజా తథా ప్రజా

మొదటిపేజీ తరువాయి...



అయన పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలుగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయని అయన అగ్రహించారు. సీఐడీని కిడ్నాప్‌లు, బెదిరింపులకి పాలకులే వినియోగిస్తుండడంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లింగ్, కిడ్నాపులకు పాల్పడడం పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మంటగలిపిందని పేర్కొన్నారు. కర్నూల్ డీఐజీ అఫీసులో ఎస్సైగా పని చేస్తున్న సుజన్ ఓ ముఠాని ఏర్పాటు చేసి ఏపీ సీఐడీ బృందం పేరుతో ఐటీ కంపెనీ యజమానిని కిడ్నాప్ చేసి హైదరాబాద్ పోలీసులకి చిక్కిన ఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారని ఎద్దేవ చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే అలోచన వచ్చినోళ్లను గ్రామాల్లో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం అని.. ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ ఎవరైనా మాట్లాడితే పళ్లు రాలకొట్టండని పిలుపునిచ్చారు. తెలంగాణలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి.. ప్రజలు తమవైపే ఉన్నారని చాటుకోవడానికి బీఆర్ఎస్ భగీరథ ప్రయత్నాలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ మాత్రం అసెంబ్లీ మాదే పార్లమెంట్ కూడా మాదే అని నిరూపించుకోవడానికి వ్యూహ రచన చేస్తోంది. ఇందులో భాగంగా.. అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో తొలి సభ ఇంద్రవెల్లి నుంచే రేవంత్ ప్రారంభించారు. పోరుగడ్డ అదిలాబాద్ నుంచి ప్రచార హోరు మొదలు పెట్టారు. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సిఎం రేవంత్ పూరించారు. ఈ సభావేదికగా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రకటనలు చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ..మూడు నెలల్లో భారాస అధినేత కేసీఆర్ సీఎం అవుతారని కొందరు అంటున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా మంత్రి పదవి కూడా రాదన్నారు. అదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉంది. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలి. అయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నాం. అమరవీరుల స్తూపం సాక్షిగా కేసీఆర్ పాలనను అంతం చేశాం. అదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం. గూడేలకు రోడ్లు, నాగోబా అలయ అభివృద్ధి పనులను ప్రారంభించాం. అదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. 1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో అడవి బిడ్డలను



పొట్టనపెట్టుకున్నారని కొందరు విమర్శించారు. అప్పుడు జరిగిన తప్పులు సరిచేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారు. భారాస ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చింది. కేసీఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడవిబిడ్డల గురించి అలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి రూ.వేలకోట్లు దోచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదు.. అప్పుడే భారాస నేతలు శాపనార్థాలు పెడుతున్నారు. కేసీఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదు.. మేము 2 నెలల్లో ఎలా చేయగలం? 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుం టుందని హామీ ఇస్తున్నా. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ ప్రారంభిస్తారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తాం. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో, ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు అలోచించాలి. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు.. ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి. భారాస ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టుపెట్టి కేసీఆర్ గులాంగిరి చేస్తారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే అదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి' అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లక్ష కోట్ల దోపిడీతో గాలికి కొట్టుకుపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదని.. ఇది ప్రజా ప్రభుత్వం అని.. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం అన్నారు.. ప్రభుత్వం కూలిపోతుందని భ్రమల్లో, కలలో కేసీఆర్ ఉన్నారని.. కేసీఆర్ ఖాందాన్ మొత్తం వచ్చినా పండబెట్టి కొడతాం అంటూ హెచ్చరించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని ఎవడైనా చెప్పాడంటే మూతి పళ్లు రాలకొడతాం అంటూ వార్నింగ్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అక్రమ సంపాదనతో.. తన ఫాంహౌస్ కు

రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడిన రేవంత్ రెడ్డి.. అదే స్థాయిలో రెచ్చిపోయి వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అదివాసీల బిడ్డలను అదుకుంటామని తెలిపారు. అదివాసీలను అదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు.ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా అలోచించమని రేవంత్ రెడ్డి కోరారు. పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. అదిలాబాద్‌ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలికాప్టర్ నుంచి చూస్తే ఎడారిలా కనిపిస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు.10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సు పోస్టులనే భర్తీ చేశారా. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. కవిత ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీని చేసినప్పుడు అశోక్ నగర్, అర్టీసీ క్రాస్ రోడ్డులో విద్యార్థులు గుర్తురాలేదా అని మండిపడ్డారు. త్వరలోనే లక్ష మంది మహిళలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇది ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం. గద్దర్ ఉసురుతగిలి పోయారు. 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా అనూహ్య నిర్ణయం..

మొదటిపేజీ తరువాయి...

తొలిదశలో భాగంగా వెస్ట్‌బ్యాంక్‌లోని నలుగురు ఇజ్రాయెల్ సెటిలర్లపై అమెరికా అర్థిక అంక్షలతో పాటు వీసా నిషేధం విధించింది. వీరు పాలస్తీనావాసులపై హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని, అస్తులను ధ్వంసం చేయటంతో పాటు వాటిని లాక్కుంటామని బెదిరించారని ఆరోపించింది. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం ప్రారంభమైన తర్వాత సామాన్య పౌరులపై జరిగిన దాడుల్లో పాల్గొన్న ఇతరులపై కూడా చర్యలు తీసుకోవాలా? అనే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపింది. తమ పౌరుల్లో కొంత మందిని ఇజ్రాయెల్ సెటిలర్లు చంపేశారని.. కార్లకు నిప్పంటించారని పాలస్తీనా అధికారులు ఇటీవల ఆరోపించారు. దాడులు చేస్తూ వెంటనే ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే బైడెన్ అంక్షలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో మరణాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అయన తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. హమాస్‌ను అంతమొందించే లక్ష్యంలో కొంత సంయమనం పాటించాలని ఇజ్రాయెల్‌కు ఇటీవల సూచించారు. హమాస్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం వెస్ట్ బ్యాంక్‌లోనూ దాడులు ప్రారంభించింది. ఈ ప్రాంతంలోని మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని పోరాడుతోంది. దీన్ని అసరాగా చేసుకొని అక్కడి సెటిలర్లు పాలస్తీనా పౌరులపై దాడులకు దిగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారిని ఇజ్రాయెల్ సైన్యం నిలువరించటం లేదని.. పైగా రక్షణ కల్పిస్తున్నారని పాలస్తీనా అధికారులు చెబుతున్నారు. వెస్ట్‌బ్యాంక్‌లోని చాలా మంది సెటిలర్లకు అమెరికా పౌరసత్వం ఉంది. కొంత మంది ద్వంద్వ పౌరసత్వమూ కలిగి ఉన్నారు. వారెవరూ హింసాత్మక చర్యల్లో పాల్గొనటంలేదని యూఎస్ అధికారులు వెల్లడించారు.

## ఎప్పటికైనా తెలంగాణకు బిఆర్ఎస్సే దిక్కు

మొదటిపేజీ తరువాయి...

భువనగిరి యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: ఎప్పటికైనా తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీయేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ బీజేపీలు వాటి స్వార్థం కోసమే పనిచేస్తాయని.. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసమే పోరాడుతుందని తెలిపారు. శుక్రవారం నిర్వ హించిన భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కారకర్తల సమావేశంలో హరీశ్ పాల్గొని ప్రసంగించారు. మనం భయపడాల్సిన అవసరం లేదని.. భవిష్యత్తు తమదేనని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేశామని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజల కోసమే కొట్లాడదామని పిలుపునిచ్చారు. అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా తాము ప్రజల పక్షమని స్పష్టం చేశారు. ఓటమి శాశ్వతం కాదు. గెలుపుకు నాంది అని హరీశ్‌రావు తెలిపారు. ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని అన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రచారంలో అబద్దాలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చాక అసహనం పెరిగిందని విమర్శించారు. రైతుబంధు పడటం లేదని జడ్పీ చైర్మన్‌గా బాధ్యతతో సందీప్ రెడ్డి అడిగితే అయనను పోలీసులతో బయటికి పంపించారని మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నల్గొండపై ప్రేమ ఉంటే సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడాలని సూచించారు.. రైతు బంధు పడటం లేదని ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టాలనడం ఏం సంస్కారం? అని నిలదీశారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు కేఅర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్గొండకు తీవ్ర నష్టం జరుగుతుందని.. సాగునీళ్లు, తాగునీళ్లు ఉండవని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గురించి పచ్చి అబద్దాలు చెప్పిందని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య సంబంధం ఉందని దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. బండి సంజయ్, రఘునందన్ రావు, ఈటల రాజేందర్‌లను ఓడించింది కాంగ్రెస్ కాదు, బీఆర్ఎస్సే అని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ఎన్నికల హామీలను తప్పించుకోవడానికి అసలు అప్పును రెట్టింపు చేసి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. నర్సింగ్ ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అపాయింట్‌మెంట్ మాత్రమే ఇచ్చింది. అని అన్నారు. ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని నిలదీశారు. కార్యకర్తలందరూ కష్టపడాలని ఎంపీ సీటు మనదేనని స్పష్టం చేశారు. వృద్ధులకు, వికలాంగులకు ఫించన్ 4 వేలకు పెంచలేదని 2వేల ఫింఛన్‌ను కూడా సమయానికి ఇవ్వడం లేదని అన్నారు. రైతుబంధు, పింఛన్, రుణమాఫీ, కరెంట్, ఉద్యోగాలు, వడ్లకు బోనస్.. అన్ని హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారంచేయాలని కాంగ్రెస్ 420 హామీలపై గ్రామాల్లో, తండాల్లో చర్చకు పెట్టండని సూచించారు. దళిత బంధుకు మంజూరైన నిధులను కాంగ్రెస్ బ్యాంకుల్లో ఫ్రీజ్ చేసిందన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరిస్తున్నారని.. అక్కడి 25 ఎంపీ సీట్లలో నాలుగైదు మాత్రమే వస్తాయని అంటున్నారని హరీశ్ రావు తెలిపారు. .

## తమిళనాట మరో ప్రాంతీయపార్టీ

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. కొత్తగా పార్టీ పెట్టిన తమిళనాడు ఇళయ దళపతి హీరో విజయ్ దగ్గర ఎంత అస్తి ఉంది.. ఎంత డబ్బు ఉంది అనేది ఇప్పుడు చర్చనీయాం శం అయ్యింది. రాజకీయ పార్టీ పెట్టినట్లు ప్రకటించిన వెంటనే.. విజయ్ అస్తులు ఎంత అనే ప్రశ్నలను గూగుల్ లో తెగ వెతికేశారు నెటిజన్లు. హీరో విజయ్ అస్తులు.. 2023 జనవరి నాటికి.. గూగుల్ లో వివిధ కథనాల ప్రకారం స్థిరాస్తులు 445 కోట్లు.. అంటే ఇళ్లు, పొలాలు, స్థలాలు ఇలా.. స్థిరాస్థిగా అయన ఇన్ కం ట్యాక్స్ అధికారులకు చూపించింది 445 కోట్ల రూపాయలు. ఇది గవర్నమెంట్ వ్యాల్యూనే.. మార్కెట్ వ్యాల్యూ ఐదారు ఇంతలు ఉండొచ్చు.. ఇవన్నీ స్థిరాస్తులు.. మరి రాజకీయం చేయటానికి ఈ డబ్బు సరిపోతుందా అంటే.. సరిపోతుందని అభిమానులు అంటున్నారు. సినిమాల్లో రెమ్యునరేషన్ విషయానికి వస్తే.. సౌత్ ఇండియా ఫిల్మ్ ఇండస్ట్రీలోని బిగ్గెస్ట్ స్టార్స్‌లో విజయ్ ఒకరు. రజినీకాంత్, షారుఖ్, అక్షయ్ కుమార్ వంటి నటులకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటున్నాడు. రీసెంట్‌గా జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో వచ్చిన బీస్ట్ సినిమాకు రూ.100 కోట్లు తీసుకున్నట్లు టాక్. వంశీ పైడిపల్లి తెరకెక్కించిన వారసుడు మూవీకి రూ.150 కోట్ల వరకు రెమ్యునరేషన్ రూపంలో ముట్టినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. విజయ్ ఇప్పటి వరకు 61 చిత్రాలలో నటించి.. ఎన్నో అవార్డ్స్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. విజయ్ కి అంతర్జాతీయ స్థాయిలో డై హార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. అయన మూడు తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్, ఒక కాస్మోపోలిటన్ పురస్కారం, ఎనిమిది విజయ్ పురస్కారాలు, మూడు ఎడిసన్ పురస్కారాలు, రెండు వికటన్ అవార్డులు దక్కించుకున్నాడు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినపుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని.. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం.. తమిళనాడు ప్రజలకు కృతజ్ఞతగా భావిస్తున్నానని తెలిపారు. తమిళ సినిమాలో తర్వాతి రజినీకాంత్‌గా భావించే విజయ్.. ఇప్పటివరకు 68 సినిమాల్లో నటించారు. అయితే గత దశాబ్ద కాలంగా రాజకీయాల్లోకి రావాలని విజయ్ భావించినట్లు అయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే పేదలకు ఉచిత భోజనం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లైబ్రరీలు, ట్యూషన్లు, న్యాయ సహాయం వంటి అనేక స్వచ్ఛంద, సంక్షేమ కార్యక్రమాల్లో విజయ్ అభిమాన సంఘాలు పాల్గొంటున్నాయి.

## మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి...

అరెస్టు తప్పదని తేలడంతో రాజ్ భవన్‌లో అయన రెండు రోజుల క్రితం రాజీనామా చేశారు. అక్కడే ఉన్న ఈడీ అధికారులు అయన్ని అరెస్టు చేశారు. తొలుత హైకోర్టును అశ్రయించిన హేమంత్.. తరువాత పిటిషన్‌ని వెనక్కి తీసుకుని సుప్రీం తలుపు తట్టారు.అయన పిటిషన్‌పై విచారించిన కోర్టు.. తీర్పు వెలువరించింది. ఈ అంశంపై హైకోర్టును అశ్రయించాలని సూచించింది. దీంతో సోరెన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లైంది. ఇప్పటికే జేఎంఎం, కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలు తమ తదుపరి సీఎంగా మంత్రి చంపయి సోరెన్‌కు మద్దతు తెలిపారు. శుక్రవారం గవర్నర్ సమక్షంలో సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

## అయోధ్య రాములవారికి పది రోజుల్లోనే 11 కోట్ల ఆదాయం..

మొదటిపేజీ తరువాయి...

అయోధ్య: అయోధ్య బాలరాముని దర్శనానికి భక్త జన ప్రవాహం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ప్రతిరోజూ లక్ష మందికిపైగా భక్తులు రామయ్యను దర్శించుకుంటున్నారు. అలయంలో రామయ్య కొలువు దీరి నేటికి 11 రోజులు అవుతున్నది. గత నెల 22న అయోధ్య రామమందిరం ప్రారంభమైన విషయం తెలిసిందే. మరుసటి రోజు నుంచి అంటే జనవరి 23 నుంచి బాలక్‌రాముని దర్శనానికి భక్తులను అనుమతిస్తున్నారు. ఇప్పటివరకు 25 లక్షల మందికి పైగా భక్తులు బాలుని రూపంలో ఉన్న శ్రీరాముడిని చూసి తరించారు. అదేవిధంగా విరాళాల రూపంలో రూ.11 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఇందులో హుండీ ఆదాయం రూ.8 కోట్లు ఉండగా, చెక్కులు, ఆన్‌లైన్ పేమెంట్ రూపంలో మరో రూ.3.5 కోట్లు వచ్చినట్లు అలయ ట్రస్టు అధికారి ప్రకాశ్ గుప్తా వెల్లడించారు. రామ్‌లాల్ల దర్శనానికి వస్తున్న భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి అలయంలో నాలుగు హుండీలతోపాటు డిజిటల్ రూపంలో వచ్చే విరాళాల కోసం 10 కంప్యూటర్ ఆధారిత కౌంటర్లను ఏర్పాటుచేశారు. ప్రతిరోజు అలయ వేళలు ముగిసిన తర్వాత హుండీలలో నగదును లెక్కిస్తారు. దీనికోసం 14 మందిని అయల కమిటీ నియమించింది. వారిలో 11 మంది బ్యాంకు ఉద్యోగులు ఉండగా, మరో ముగ్గురు అలయానికి చెందినవారు ఉన్నారని ప్రకాశ్ గుప్తా వెల్లడించారు.

ఓ స్పై షిప్ మాల్దీవ్స్‌కి వచ్చేందుకు అధ్యక్షుడు ముయిజూ అనుమతినిచ్చారు. ఇది ఈ అసహనాన్ని మరింత పెంచింది. పార్లమెంట్‌లో దీనిపై ఘర్షణ కూడా జరిగింది. కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ప్రతిపక్ష పార్టీ ఎంపీలు వ్యతిరేకించారు. ఓటును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎండీపీ పార్టీ ఎంపీ ఇసాపై అధికార పీఎన్‌సీ పార్టీ ఎంపీ షహీమ్ దాడికి పాల్పడ్డారు. కాళ్లు పట్టుకుని కిందపై పడేశారు. దీంతో షహీమ్‌పై ఇసా పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో పార్లమెంట్‌లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఇసా దాడిలో షహీమ్ తీవ్రంగా గాయపడడంతో...ఆస్పత్రికి తరలించారు. అనంతరం పార్లమెంట్‌లో చర్చ జరిగింది. మాల్దీవుల పార్లమెంటు అట్టుడికి పోయింది. ప్రజాప్రతినిధులు రౌడీల్లా కొట్టుకున్నారు. పార్లమెంట్ సభ్యుల ముష్టిఘాతాలు, తోపులాటలతో రణరంగాన్ని తలపించింది. కెబినెట్ తీసుకున్న నిర్ణయంపై పార్లమెంటులో ఆదివారం ఓటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. అధికార, విపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. పోడియంపైకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు....స్పీకర్ కార్యకలాపాలను అడ్డు తగిలారు. స్పీకర్‌తో పాటు అక్కడున్న వారితో గొడవకు దిగారు. బెంచీల పైనుంచి నడుచుకుంటూ దూసుకెళ్లారు. స్పీకర్‌ను కూర్చీలో నుంచి పడేసేందుకు ప్రయత్నించారు. ఎండిపి ఎంపి ఇసా, పిఎన్సీ ఎంపీ అబ్దుల్లా షహీమ్ అబ్దుల్ హకీమ్ మధ్య గొడవ జరిగింది. ఎంపీలు ఒకరిపైఒకరు ముష్టిఘాతాలు కురిపించుకున్నారు. ఇద్దరు ఎంపీలు కిందపడిపోయారు. తనను పట్టుకున్న ఎంపీని...మరో ఎంపీ బూటు కాళ్లతో తన్నాడు. మార్షల్స్, భద్రతా సిబ్బంది వచ్చి వారిని చెదరగొట్టారు. మాల్దీవుల ఎన్నికల్లో చైనా అనుకూలవాదిగా పేరొందిన మాజీ అధ్యక్షుడు యామీన్ సన్నిహితుడు మహ్మద్ ముయిజ్జు విజయం సాధించారు. కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ప్రతిపక్ష పార్టీ ఎంపీలు వ్యతిరేకించారు. ఓటును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎండీపీ పార్టీ ఎంపీ ఇసాపై అధికార పీఎన్‌సీ పార్టీ ఎంపీ షహీమ్ దాడికి పాల్పడ్డారు. కాళ్లు పట్టుకుని కిందపై పడేశారు. దీంతో షహీమ్‌పై ఇసా పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో పార్లమెంట్‌లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఇసా దాడిలో షహీమ్ తీవ్రంగా గాయపడడంతో...ఆస్పత్రికి తరలించారు. అనంతరం పార్లమెంట్‌లో చర్చ జరిగింది.మాల్దీవులు భారత పశ్చిమ తీరానికి సమీపంలోనే ఉన్నాయి. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్లే కీలకమైన సముద్ర మార్గానికి మాల్దీవులు సమీపంలోనే ఉన్నాయి. మాల్దీవులు చిన్న దేశం కావడంతో భారత్ ఎక్కువగా సాయం చేసింది. మాల్దీవులు అన్ని రకాలుగా భారత్‌పై ఆధారపడుతుంది. ఆ దేశ పర్యాటకుల్లో ఎక్కువ భాగం భారతీయులే. మాల్దీవులకు చెందిన వేలాది మంది ప్రజలు భారత్‌కు వచ్చి ఉపాధి పొందుతున్నారు. మొన్నటి దాకా అధికారంలో ఉన్న ఇబ్రహీం సోలిహ్ సైతం భారత్‌తో సన్నిహిత సంబంధాలకు కృషి చేశారు. గతంలో యామీన్ అధికారంలో ఉన్న సమయంలో మాల్దీవులకు ఉదారంగా రుణాలిచ్చి కొన్ని దీవుల్లో పాగా వేసేందుకు యత్నించింది. అయితే కొంత కాలం తరువాత జరిగిన ఎన్నికల్లో యామీన్ ఓడిపోవడంతో చైనా పన్నాగాలు ఫలించలేదు. తాజాగా మళ్లీ యామీన్ సన్నిహితుడు అధికారంలో రావడంతో డ్రాగన్ తన పన్నాగాలను అమలుచేసే అవకాశముంది. మాల్దీవుల్లో చైనా ఎలాంటి చర్యలకు పాల్పడినా భారత భద్రతపై పెను ప్రమాదం చూపించే అవకాశముంది. కొద్ది రోజులుగా భారత్, మాల్దీవ్స్ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ లక్షద్వీప్ పర్యటన తరవాత ఇవి మొదలయ్యాయి. మాల్దీవ్స్ మంత్రులు కొందరు ప్రధాని మోదీపై నోరు పారేసుకున్నారు. ఫలితంగా చాలా మంది బాయ్ కౌట్ మాల్దీవుల అంటూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. చాలా మంది మాల్దీవ్స్ ట్రిప్‌ని క్యాన్సిల్ చేసుకున్నారు. ఆ తరవాత ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజూ చైనాలో పర్యటించారు. రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ పర్యటన తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా భారత్‌నే ఉద్దేశించి ఉండడం ఇంకాస్త ఆగ్రహాన్ని పెంచింది. తమది చిన్న దేశమే అన్న చిన్న చూపు చూడొద్దని, అలాంటి కవ్వించే హక్కు ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. అయితే...భారత్ పేరు ప్రస్తావించకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు. అంటే పరోక్షంగా భారత్ గురించే ఈ కామెంట్స్ చేశారన్న చర్చ గట్టిగానే జరుగుతోంది.

వరుసగా జరుగుతున్న హిట్ అండ్ రన్ ప్రమాదాలతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి అపై అపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నగరంలో వారం రోజుల వ్యవధిలో రెండు హిట్ అండ్ రన్ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఓ స్పోర్ట్స్ కార్ బీభత్సం సృష్టించింది. అతివేగంతో దూసుకొచ్చిన కారు.. రెండు బైక్‌లను ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం కారుతో యువకులు పరారయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్పోర్ట్స్ కారు గుంటూరుకు చెందిన వారిదిగా గుర్తించారు. బిక్కి అశోక్ పేరు మీద స్పోర్ట్స్ కార్ రిజిస్టర్ అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బిక్కి అశోక్ అందజేస్తున్నారు. ఈ ప్రమాదంలోనే గాయపడిన మరో వ్యక్తి ట్రీట్‌మెంట్ చేయించుకుని డిశ్చార్జ్ అయి వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. కాగా జూబ్లీహిల్స్‌లో జనవరి 24 తెల్లవారుజామున జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో బౌన్సర్ మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పెద్దమ్మగుడి వద్ద బైక్‌పై వెళు తున్న వారిని అతివేగం దూసుకొచ్చి కారు ఢీకొట్టింది. అనంతరం కారు అపకుండానే అక్కడినుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బౌన్సర్ తారక్ రాం అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో బైక్ 20 అడుగుల దూరంలో ఎగిరి పడిన దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ కేసులో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం జరిగి వారం రోజులు గడవక ముందో మరో హిట్ అండ్ రన్ కేసు నమోదు అవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

హైదరాబాద్ లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు తెలిపారు. నదిని సంరక్షిస్తూ, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టనున్నట్లు సీఎం అన్నారు. అలాగే మూసీ నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్య రహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే హైదరాబాద్ లోని రెండవ దశలో చేపట్టే మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు, రాష్ట్రంలో శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు అందించే శిక్షణ సంస్థలు ఏర్పాటు కు సహకరించాలని కోరారు. ఆసుపత్రుల నిర్మాణానికి, విద్యాసంస్థల హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే గృహ నిర్మాణాలకు, అలాగే వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. అనంతరం పాండియన్ మాట్లాడుతూ రాష్ట్ర పురోభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.

# రాజ్యసభ కోసం పార్టీల కసరత్తు

విజయవాడ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో అంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలు లెక్కలేసుకుంటున్నాయి. ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో అనర్హత వేటు అంశం కొలిక్కి చేరడంతో ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. వాస్తవంగా తెలుగుదేశం పార్టీకి రాజ్యసభ సీటు దక్కించుకునేంత బలం లేకపోయినప్పటికీ గత ఎమ్మెల్సీ ఎన్నికల మాదిరిగా ఏదొకటి జరగకపోతుందా అనే ఆశతో ఉంది. అంధ్రప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారతీయ జనతాపార్టీ ఎంపీ సీఎం రమేష్ పదవీకాలం ముగుస్తుండటంతో రాష్ట్రంలో మూడు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నిలకు సంబంధించి షెడ్యూల్ కూడా విడుదల అయింది? సాధారణంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఈ మూడు ఎంపీ సీట్లను అసెంబ్లీలో పూర్తి మెజారిటీ కలిగిన వైసీపీ గెల్చుకోవాల్సి ఉంది. కానీ సార్వత్రిక ఎన్నికల వేళ మారిన పరిస్థితులతో వీటిపై ఉత్కంఠ నెలకొంది. మూడేళ్ల క్రితం తన పదవికి రాజీనామా చేసిన గంటా శ్రీనివాస్ రాజీనామాను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అమోదించారు. అలాగే మూడేళ్లుగా పార్టీలు మారిన మరో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన అనర్హత వేటు ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుంది. స్పీకర్ నిర్ణయం వెలువడిన తర్వాత దానికనుగుణంగా ఎమ్మెల్యేల లెక్క తేలనుంది. ఈలోగా మూడు సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డారు వైసీపీ అధినేత జగన్.ఏ రాష్ట్రంలో అయినా రాజ్యసభ ఎన్నికల్లో ఖాళీ అయిన సీట్లు, ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యే సీట్ల లెక్క ఆధారంగా నిర్ణయిస్తారు. దీని ప్రకారం అంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అసెంబ్లీలో మొత్తం సీట్లు 175 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ఒక్కో సీటుకు 44 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం అవుతాయి. ఒకవేళ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడితే 8 మంది ఎమ్మెల్యేలతో పాటు గంటా శ్రీనివాస్ కూడా లెక్కలోకి వస్తారు. ఇక ఎమ్మెల్యే అళ్ల రామకృష్ణా రెడ్డి కూడా రాజీనామా చేశారు. ఈ లెక్కన పదిమంది ఎమ్మెల్యేలను తీసివేస్తే మిగిలిన 165 సీట్ల ప్రకారం ఒక్కో ఎంపీ అభ్యర్థికి 41 మంది ఓట్లు అవసరం అవుతాయి. ఎలా చూసినా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదు. దీంతో ఈ మూడు స్థానాలు తమకే దక్కుతాయనే నమ్మకంతో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు అధినేత జగన్మోహన్ రెడ్డి. మొత్తం మూడు స్థానాలకోసం ముగ్గురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిలో పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గొల్ల బాబూరావు మొదటి నుంచీ పార్టీపై, సీఎం జగన్ పై విధేయతగా ఉన్నారు. తాజాగా ఈయన స్థానంలో మరొకరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి గొల్ల బాబూరావును రాజ్యసభకు పంపాలనే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలిసింది. ఇక ఒంగోలు మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేరు కూడా దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. గతంలోనే రాజ్యసభకు వైవీ సుబ్బారెడ్డి పేరు పరిశీలించినప్పటికీ అప్పట్లో ఉన్న పలు సామాజిక సమీకరణాల్లో భాగంగా సుబ్బారెడ్డికి అవకాశం దక్కలేదు. ఈసారి వైవీకి సీఎం జగన్ అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మరోవైపు చిత్తూరు జిల్లా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. శ్రీనివాసులు ఇప్పటికే మూడుసార్లు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చి వెళ్లారు. బలిజ సామాజిక వర్గంలో శ్రీనివాసులుకు మంచి పేరు ఉండటంతో ఈయన పేరు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు కడప జిల్లాకు చెందిన మేడా రఘునాధరెడ్డిని కూడా పెద్దల సభకు పంపించే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డికి స్వయంగా సోదరుడు మేడా రఘునాధరెడ్డి? గతంలోనే రఘునాధరెడ్డికి అవకాశం ఇవ్వాలని సీఎం జగన్ అనుకున్నప్పటికీ మల్లిఖార్జున రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో ఈయనకు చాన్స్ ఇవ్వలేదు.దీంతో ఈసారి రఘునాధరెడ్డికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఈ నలుగురిలో త్వరలో ముగ్గురు పేర్లను అధిష్టానం అధికారికంగా ఖరారుచేసే అవకాశం ఉందంటున్నారు పార్టీలోని ముఖ్యనేతలు? ఈసారి జరుగుతున్న ఎన్నికలతో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ ప్రాతినిథ్యం పూర్తిగా కోల్పోనుండగా వైసీపీ బలం పెరగనుంది. టీడీపీ బరిలో వర్ల రామయ్య, కోనేరు సురేష్: గతంలో అంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఒక సీటు దక్కించుకుంది. టీడీపీ తరపున బరిలో నిలిచిన పంచుమర్తి అనురాధ గెలుపుతో ఒక ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసారు. దీంతో వైఎస్సార్?సీపీకి భారీగా నష్టం జరిగింది. అయితే ఈసారి ఇలాంటి పరిస్థితి రాకుండా వైసీపీ జాగ్రత్త పడుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ మాత్రం ఒక సీటు తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుంది. అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలో దింపుతామంటున్నారు ఆ పార్టీ నేతలు.తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల్లో మొత్తం 23 స్థానాలు గెలవగా వారిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ చెంతచేరారు. మరోఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ అమోదించారు. దీంతో టీడీపీకి కేవలం18 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయితే ఎమ్మెల్యేల అనర్హత పై స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఒక్కో రాజ్యసభ స్థానానికి 41 మంది ఎమ్మెల్యేల బలం అవసరం ఉంటుంది. ఎలా చూసుకున్నా కూడా టీడీపీ విజయానికి అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయినా రాజ్యసభ ఎన్నికల కోసం ఇద్దరి పేర్లు పరిశీలిస్తుంది టీడీపీ అధిష్టానం. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యతో పాటు టీడీఎల్పీ ఎలక్షన్ కోఆర్డినేటర్ కోనేరు సురేష్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అయితే తమకు బలం తక్కువగా ఉన్నప్పటికీ పోటీలో అభ్యర్థిని నిలబెట్టడానికి కారణం లేకపోలేదంటున్నారు ఆపార్టీ నేతలు.

## సమ్మక్క తల్లి కుంకుమ భరణిగా ఎందుకు మారిందో తెలుసా?



ములుగు యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02 : తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర మొదలైంది.రేండేళ్లకు ఒకసారి అడవి తల్లులైన సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరుగుతుంది. ఈ వనదేవతలను దర్శించుకోవడానికి అంధ్ర , ఛత్తీస్‌గడ్, ఒడిషా వంటి రాష్టాల నుంచి కోటి మందికిపైగా జనం వస్తుంటారు. ఇక ఇక్కడ అమ్మవార్లకు ప్రత్యేకమైన రూపం ఉండదు. సమ్మక్క దేవత కుంకుమ బరడి రూపంలో ఉంటుంది. మరి ఆ తల్లి కుంకుమ బరడిగా ఎందుకు మారింది? దాని వెనకున్న చరిత్ర ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కాకతీయరాజులు యుద్ధం ప్రకటించగా, ఆ యుద్ధంలో కాకతీయుల సైన్యంతో పోరాడుతూ.. సారలమ్మ, నాగమ్మ మరణించారు. ఇక యుద్ధంలో పరాభవాన్ని తట్టుకోలేక జంపన్న ఆత్మహత్య చేసుకున్నాడంట. ఈ క్రమంలో కాకతీయ సైన్యంపై వీరోచితంగా పోరాటం చేసిన అనంతరం సమ్మక్క సైతం చిలకలగుట్ట అనే ప్రాంతం వైపు వెళ్తూ మాయమైనదంట. దీంతో అక్కడి ప్రజలు, గిరిజనులు సమ్మక్క కోసం వెతుకుతుండగా, ఒక పుట్ట దగ్గర పసుపు,కుంకుమ భరిణె కనిపించిందని దానినే సమ్మక్కగా భావించి అనాటి నుంచి ప్రతి మాఘశుద్ధ పౌర్ణమికి సమ్మక్క, సారలమ్మల జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందంట.

# ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణ సమతుల్యత

## చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు: కొండా సురేఖ

రంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 02: ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన 'చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదన్నారు. జనాభా పెరుగుతున్నది కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం పెరుగుతున్నదన్నది పేర్కొన్నారు. ఎలాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ఎలాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ దిశగా విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు. చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ సెక్రటరీ ఖాళిచరణ్ ఎస్ ఖర్తడే, ఎం. సునీల, శిల్పా శర్మ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల్లో ఉన్నత విద్యావంతులు

## సిపి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02:** సైబర్ నేరాల కట్టడికి సైబర్ క్రైమ్ బ్యూరో ఎంతో కృషి చేస్తోందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చాలా సైబర్ నేరాలు నమోదు అవుతున్నాయని చెప్పారు. సైబర్ నేరాల్లో రికవరీ అనేది బాధితులు ఫిర్యాదు చేసే సమయాన్ని బట్టి ఉంటుందని.. ఎక్కువగా ఉన్నత చదువులు చదివిన వారు, మధ్య తరగతి వారే నేరాల బారిన పడుతున్నారని వివరించారు. నేరాలు జరిగినప్పుడు స్పందించడం కంటే ముందుగానే అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కొత్తకోట శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొరియర్ నేరాలు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో ముందుగా భయాన్ని నింపి సైబర్ నేరగాళ్లు చోరీ చేస్తున్నారని వివరించారు. మరోవైపు ఈ నేరాల్లో తెలిందేంటంటే.. యుట్యూబ్ వీడియోలకు లైక్ చేయడం ద్వారా డబ్బులు వస్తాయని చెప్పి నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యమన్నారు డీజీపీ రవిగుప్తా. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సైబర్ నేరాలపై వర్క్ షాప్ చేపట్టారు. సైబర్ సెక్యూరిటీ సెల్ డైరెక్టర్ శిఖా గోయల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ రవిగుప్త పలువురు పోలీస్ ఉన్నత అధికారులు హాజరయ్యారు.



రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే..అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుం టున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉ ంటున్నాయి. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ అయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉ పక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ అయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఊహించినట్టుగానే బుధవారం ఇడి అరు గంటల పాటు సోరెన్‌ను అధికారిక నివాసానికి ఏడుగురు సభ్యుల ఈడీ బృందం చేరుకున్నది. అనంతరం ఈడీ అధికారులు అయనను విచారించటం ప్రారంభిం చారు. అరు గంటల సుదీర్ఘ విచారణానంతరం ఈడీ అయనను అదుపులోకి తీసుకున్నది. జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్‌ను రాంచీలోని అయన ఇంటిలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అధికారులు విచారిస్తున్న నేపథ్యంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఇడి అధికారులపై హేమంత్ కేసు వేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ధుర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఎలాంటి నోటీలు లేకుండానే, తాను లేని సమయంలో ఈడీ అధికారులు గత నెల 29న న్యూఢిల్లీలోని తన నివాసంలో ఉద్దేశపూర్వక సోదాలు నిర్వహించారని అరోపిం చారు. నాకు చెందిన నీలి రంగు కలర్ బీఎండబ్ల్యూ కార్‌ను సీజ్ చేశామనీ, పెద్ద మొత్తంలో అక్రమ నగదును స్వాధీనపర్చుకున్నామని అధికారులు తప్పుడు సమాచారాన్ని లీక్ చేశారని హేమంత్ వివరించారు. అయితే, వాటితో తనకు ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ఈడీ చర్య తనను బహిరంగ అవమానపర్చటమేనని అయన అరోపించారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేధనను ఎదుర్కొన్నామనీ, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను హేమంత్ పిర్యాదులో కోరారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. అయన తప్పుచేసివుంటే చర్యలు తీసుకోవాలి. అందరికీ ఒకే న్యాం ఉండాలి. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷-తరమే ఎందుకని ప్రజలు అలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. హేమంత్ సొరెన్‌ను ఈడీ విచారిస్తున్న సమయంలో అయన ఇంటి

నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పిగొట్టడమే అయన ఉద్దేశమని ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తించారు. జగన్ బిజెపి ఒక్కటే అని కూడా చర్చిస్తున్నారు. కాబట్టి హేమంత్ సోరేన్ ఎన్‌డిఎలో కలవడమే దీనికి మందు. అప్పుడు అయన ఎలాంటి కేసులు లేకుండా జార్ఖండ్‌ను ఏలుకోగలరు.

అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఇరవై అంతర్జాతీయ స్థాయిలో తమ పరిశోధనా పత్రాలను వెలువరించారు. గూగుల్ స్కాలర్ మరయు రిసర్చ్ గేట్ లలో పొందుపర్చబడ్డాయని, అంతేకాకుండా ఐదు అంతర్జాతీయ పత్రికలకు రివ్యూ మెంబర్‌గా ఎడిటర్‌గా ఉన్నారు. వీటితోపాటు జగదీశ్వర చారి చే రచింపబడిన 1. ఫిష్ ఫిజియాలజీ అండ్ బయో కెమిస్ట్రీ, 2. టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ అక్వా కల్చర్ 3. పెరిపితాన్ బేస్డ్ అక్వాకల్చర్ (అను మూడు పుస్తకాలను అమేజాన్,ఫ్లిప్ కార్టు లాంటి వాటి ద్వారా కొనుగోలు చేయబడుతున్నాయని తెలిపారు. వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభను కనబర్చిన వారికి ఈ అవార్డును ఈనెల నాలుగో తేదీ అదివారం నర్సయ్య భవన్ మంచిర్యాలలో జరగబోయే సమావేశంలో అందించనున్నట్లు తెలియజేశారు. జగదీశ్వరా చారి కోహెడ మండలంలో గతంలో నిర్వహించబడిన శ్రీరామ జూనియర్ కళాశాల చైర్మన్ గా తెలంగాణ ఉద్యమంలో పొలిటికల్ జే.ఏ.సి చైర్మన్ గా మంచి మన్ననలు పొంది అంచలంచెలుగా ఎదిగిన వారికి ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తంచేశారు.



# ఆ తల్లీ ఆశీర్వాదం ఉంటే సీఎంలు..



అదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: అదివాసీల అరాధ్య దైవం నాగోబా నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగశేషుడిని దర్శించుకున్న నేతలకు వైభవమైన రాజకీయ జీవితం అందించింది. వరుసగా ముగ్గురు నేతలను మరొసారి సీఎం పీఠం అధిరోహించేలా దీవెనలిచ్చిన నాగోబా.. ముచ్చటగా నాలుగవ నాయకుడిని కూడా ముఖ్యమంత్రిగా దీవించి నేతలు కోరిన కోర్కెలు తీర్చిన దైవంగా నిలిచింది. పుష్య మాసం అమావాస్య అర్థరాత్రి వేళ గంగాజలాభిషేకంతో ప్రారంభమయ్యే నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో అదివాసీలే కాదు అదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్దలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని తిరిగి కీలక హోదాలో నాగశేషుడిని దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతున్నారు. కెస్లాపూర్ నాగశేషుడిని దర్శించుకున్న ప్రతిసారి రేవంత్ రెడ్డికి కలిసి వస్తుండటంతో ముచ్చటగా నాలుగోసారి నాగోబాను దర్శించుకోబోతున్నారు రేవంత్ రెడ్డి..రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపాన్ని సందర్శించి నివాళు లర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యాక.. అదే ఏడాది 9 అగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళిత-గిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు రేవంత్. అ సమయంలో మరొసారి నాగోబా కు మీరు రావాలని.. ముఖ్యమంత్రిహోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. అ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు అశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు అ కల నెరవేరడంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకోబోతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పీసీసీ చీఫ్ గా నాగోబాను దర్శించుకున్న సమయంలో నాగోబా మురాడి దేవాలయ అభివృద్ధి కోసం సొంతంగా నిధులు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. రూ.40 లక్షలు మేస్రం వంశీయులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముచ్చటగా నాలుగోసారి సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి నాగోబా అలయాన్ని దర్శించుకోబోతున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. ముఖ్యమంత్రి తొలి పర్యటన కావడం.. ఛలో ఇంద్రవెల్లి పేరిట విజయభేరి భారీ బహిరంగ నభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొండత సంబురం కనిపిస్తోంది.నాగోబాను దర్శించుకున్న ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాస్ట్రాన్ని ఏలిన దిగ్గజ నేతలే కావడం విశేషం. మొట్టమొదటిసారి 1995లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ( ఎన్టీఅర్ ) నాగోబా ను దర్శించుకున్నారు. నాగోబా అలయం శిథిలావస్థలో ఉండటంతో అలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను అభివృద్ధి కోసం విడుదల చేశారు. అరేళ్ల తర్వాత 2001లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కెస్లాపూర్ లో పర్యటించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అదివాసీ గిరిజనుల ప్రగతి కోసం పలు సంక్షేమ పథకాలను నాగోబా నుండే ప్రారంభించారు. మరో అరేళ్ల తర్వాత 2006లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముచ్చటగా మూడవ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకున్నారు. కెస్లాపూర్ , ఇంద్రవెల్లిలో పర్యటించి రైతుల కోసం సాగునీటి పథకాలు మంజూరు చేశారు. అ తర్వాత 2014 లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత మొట్టమొదటి సారిగా దశాబ్దం తర్వాత తొలి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు.

# ఓటాన్ అకౌంట్ ఓ అబద్ధం

### బడ్జెట్ తీరుపై

### మండిపడ్డ నారాయణ

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిది ఫిబ్రవరి 02: ఓట్ అన్ అకౌంట్ సందర్భంగా అర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందమైన భాషతో అబద్దాలు చెప్పారని, సార్వత్రిక ఎన్నికల కోసమే నరేంద్రమోడీ ప్రభుత్వం ఓట్ అన్ అకౌంట్ బ్జడెట్ ప్రవేశ పెట్టిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. ఉపాధి తప్ప ఉద్యోగాల గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. పన్నుల వ్యవహారంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో అయోధ్య అంశాన్ని లేవనెత్తడాన్ని అక్షేపించారు. లౌకిక రాజ్యమైన భారతదేశంలో మత కల్లోలాలను సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని అరోపించారు. గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి, పార్లమెంటు భవన్ ప్రారంభోత్సవానికీ ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. త్వరలో ఎన్నికలు జరిగే కేరళ రాష్ట్రంలో అర్ఎస్ఎస్ కార్యకర్త కన్నా హీనంగా గవర్నర్ ప్రవర్తిస్తున్నారన్నారు. ఓ గవర్నరు ఇలా ప్రవర్తించడం బాధాకరమన్నారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను అదానికి అప్పగించేందుకు కేంద్రం సిద్ధమయ్యిందన్నారు. కోడి కత్తిశీను ఐదేళ్లుగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నప్పటికీ జగన్ సాక్ష్యం చెప్పడానికి వెళ్లక పోవడం బాధాకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.

# తేలని ఒంగోలు పంచాయితీ

ఒంగోలు యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: వైఎస్ఆర్‌సీపీలో ప్రకాశం జిల్లా పంచాయతీ తేలడం లేదు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి డిమాండ్లను హైకమాండ్ పట్టించుకోవడం లేదు. ఐదో జాబితా ముందు ఈ అంశంపై ఓ స్పష్టత ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు. ఒంగోలు లోక్ సభ టిక్కెట్‌ను.. సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికే కేటాయించాలని బాలినేని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేస్తున్నారు. కానీ సీఎం జగన్ మాత్రం మాగుంట విషయంలో ఏ మాత్రం అసక్తికరంగా లేరు. అయనకు కానీ అయన కుమారుడికి కానీ టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధంగా లేరు. అలా కాకపోతే తన కుమారుడు ప్రణీత్ రెడ్డికి అయినా చాన్సివ్వాలని కోరుతున్నారు. దానికి కూడా సీఎం జగన్ అంగీకరించలేదు. తిరుపతికి చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒంగోలు ఎంపీ సీటు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే చెవిరెడ్డికి సపోర్ట్ చేసేందుకు బాలినేని సిద్ధంగా లేరు. ఈ అంశంపై మాట్లాడేందుకు సోమవారం బాలినేని సీఎం క్యాంప్ అఫీస్‌కు వచ్చారు. కానీ కారు దిగకుండానే వెనక్కి వెళ్లిపోయారు. చెవిరెడ్డికే ఎంపీ టిక్కెట్ ఖరారు చేసినట్లుగా తెలియడంతో.. మాగుంటకు సీటు లేకపోతే తనకు ఫోన్ చేయవద్దని వైసీపీ పెద్దలకు బాలినేని స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. సీఎం పిలిచినా రాను అని ఖరాఖండిగా చెప్పారని అంటున్నారు. నెల్లూరు, ఒంగోలు కొత్త ఇన్‌ఛార్జ్ గా చెవిరెడ్డిని నియమిస్తున్నామని బాలినేనికి సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అయన మరోసారి హైదరాబాద్ వెళ్లిపోయారు. రెండో దఫా మంత్రివర్గ విస్తరణ లో పదవిని కోల్పోయిన బాలినేని అప్పట్నుంచి ఒంగోలు అసెంబ్లీ టికెట్ వస్తుందో రాదో కూడా సరిగ్గా క్లారిటీ లేని పరిస్థితి. అయితే ఇటీవల అయనకు టికెట్ విషయం అయితే క్లారిటీ వచ్చింది కానీ జిల్లాలో వైసీపీ కీలక నేతగా ఉన్నప్పటికీ నియోజక వర్గాల ఇంచార్జులను నియమించే సమయంలో కనీసం సంప్రదించనే లేదు. ఇప్పుడు కూడా ఒంగోలు ఎంపీ టికెట్ విషయంలో జగన్ వర్సెస్ బాలినేనిగా పరిస్థితులున్నట్లుగా తెలుస్తోంది.బాలినేని శ్రీనివాసరెడ్డి సీఎం జగన్ కు దగ్గర బంధువు. గతంలో అయన జనసేన పార్టీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. తర్వాత పలు సందర్భాల్లో వైసీపీ అధినేతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే అయన పార్టీ మారే అవకాశం ఉండదని వైసీపీ తరపునే పోటీ చేస్తారని అంటున్నారు. మరో వైపు మాగుంట శ్రీనివాసులరెడ్డి తన కుమారుడితో కలిసి టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

# నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు

నెల్లూరు యదార్థవాది ప్రతినిది ఫిబ్రవరి 02: ఏపీలో గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. రిజిస్ట్రార్ అఫీసుల్లో సర్వర్లు మొరాయిస్తుండడంతో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో పనులు అగిపోయాయంటూ వినియోగదారులు అందోళన చెందుతున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యలతో సర్వర్లు మొరాయిస్తు న్నాయి. కాసేపు రిజిస్ట్రేషన్లు జరుగుతూ, మరి కాసేపు నిలుస్తూ మందకొడిగా సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ లో అప్లికేషన్ ఓపెన్ కాకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు కదలడంలేదని ఉద్యోగులు అంటున్నారు. అయితే గత రెండు కాస్త పనిచేసిన సర్వర్లు ఇవాళ పూర్తిగా షట్‌డౌన్ అయ్యాయి. సర్వర్లు షట్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషన్ సేవలకు నిలిచిపోయాయి. సాంకేతక సమస్యలపై పై అధికారులకు మెయిల్స్ పంపుతున్నామని ఉద్యోగులు అంటున్నారు. వారం నుంచి ఇలాంటి సమస్యలే వస్తున్నాయని, రిజిస్ట్రేషన్లు జరగడంలేదని ప్రజలు అంటున్నారు. 100 రిజిస్ట్రేషన్లు జరిగే అఫీసుల్లో కేవలం 30 వరకే జరిగే పరిస్థితి నెలకొందన్నారు. సర్వర్ల సాంకేతి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఏపీ సర్కార్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అఫీసులుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు 31 లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయాల్లోని పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శులను జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో 10 రకాల సేవలను అందిస్తున్నారు. ఇకపై గ్రామ, వార్డు సచివాలయాలు జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలుగా సేవలందిస్తున్నాయి. ఈ నెల 27 నుంచి నవరత్నాల్లో భాగంగా జగనన్న శాశ్వత స్థల హక్కు పథకం ద్వారా పేదలకు ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తించి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమలు చేస్తున్నట్లు సీఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు.మరో నెల రోజుల్లో వివాహ ముహూర్తాలు మొదలవుతాయి. వరుసగా పెళ్లిళు జరుగుతుంటాయి. పెళ్లిళ్ల రిజిస్ట్రే షన్ల ఫీజులను ఏపీ ప్రభుత్వం సవరించింది. వివాహాల నమోదుకు సంబంధించి ఫీజులను పెంచుతూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వివాహ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 ఉండగా, దానిని రూ.500కు పెంచింది. వివాహ వేదిక వద్దకు సబ్ రిజిస్ట్రార్ వస్తే ఇప్పటివరకు ఉన్న రూ.210 ఫీజును అమాంతం రూ.5 వేలకు పెంచింది. ప్రస్తుత ఏడాదిలో వివాహాల రికార్డుల పరిశీలనకు రూపాయిగా ఉన్న ఫీజును రూ.100లకు పెంచింది. సెలవు రోజుల్లో వివాహాల నమోదుకు ఫీజును రూ.5 వేలు చేసింది. ఇందుకు గానూ 1955 హిందూ వివాహ రిజిస్ట్రేషన్ చట్టానికి సంబంధించి 1965లో జారీచేసిన ఫీజులను సవరిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజులు పెంచినప్పటికీ పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివాహ రిజిస్ట్రేషన్లను మరింత సులభం చేస్తున్నట్లు పేర్కొంది. రిజిస్ట్రేషన్ మ్యారేజ్ కోసం అన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది.



రాజమండ్రి యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: ఏపీలో కులగణన శరవేగంగా పూర్తవుతుంది. మరో వారంలో రాష్ట్ర వ్యాప్తంగా కులగణన పూర్తి చేసేందుకు గ్రామ వార్డు సచివాలయాలు కసరత్తు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ ఏపీ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై విపక్షాలు రకరకాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా ఈ కార్యక్రమం చాలా సులువుగా పూర్తవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్ద ఇప్పటికే ప్రతి ఒక్కరి వివరాలు పక్కాగా అందుబాటులో ఉన్నాయి. 2016లో అప్పటి అంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర సాధికార సర్వే ద్వారా ప్రతి ఇంటి వివరాలను సేకరించి రియల్ టైమ్ డేటాను అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా రాష్ట్రంలో నివసించే ప్రతి పౌరుడి వివరాలను ఏడేనిమిదేళ్ల క్రితమే ప్రభుత్వం సేకరించింది. సాధికార సర్వేలో ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసే పేరుతో నిరంతరం డేటా అప్డేట్ చేస్తూ వచ్చారు. ఈ కార్యక్రమంలోప్రజల నుంచి అన్ని రకాల వివరాలు సేకరించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 అక్టోబర్ నుంచి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. 2019 అక్టోబర్ 2న వాలంటీర్ వ్యవస్థను ప్రారంభించి 2020 జనవరి నాటికి అవకాశం లేదు. దేశ వ్యాప్తంగా జనగణన పూర్తి కాకపోవడంతో పాటు రాజకీయ కారణాల నేపథ్యంలో కులాల వారీగా జనాభాను అధికారికంగా ప్రకటించడానికి వీల్లేకుండా పోయింది. దీంతో గత ఏడాది చివర్లో కులగణన చేపట్టాలని నిర్ణయించారు.జనవరి 19 నుంచి నిర్వహిస్తున్న కులగణన గ్రామ, వార్డు వాలంటీర్లే నిర్వహిన్స్తున్నారు. ఈ కార్యక్రమం ఎంత నులువుగా జరిగిపోతుందంటే ప్రతి ఇంట్లో ఒకరి నుంచి బయోమెట్రిక్ తీసుకుంటే సరిపోతోంది. ఎవరైనా అందుబాటులో లేకపోయినా వారి ఫ్యామిలీకి మ్యాపింగ్ జరిగిన నంబర్‌కు ఫోన్ చేసి ఓటీపీ చెప్పమని అడుగుతున్నారు. ఓటీపీ చెబితే కులగణన పూర్తైనట్టేనని వివరిస్తున్నారు.కులాల వారీగా ప్రజల వివరాలు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నా వాటిని బహిర్గతం చేయడానికి వీల్లేకుండా పోయింది. ఇప్పుడు అధికారికంగా క్యాబినెట్ అమోదంతో నిర్వహిస్తున్న కులగణన మరో వారం రోజుల్లో పూర్తైతే దానిని ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంటుంది. తద్వారా సమాజంలో అన్ని వర్గాలకు ప్రభుత్వం పథకాలను వర్తింప చేసే వీలు కలుగుతుందని చెబుతున్నారు.గతంలో నిర్వహించిన సర్వేల ప్రకారం రాష్ట్రంలో 1.67 కోట్ల కుటుంబాలు.. 4.89 కోట్ల జనాభా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. తాజా కులగణన సర్వేతో అన్ని కులాలకు ఆర్థిక, సామాజిక సాధికారత దిశగా చేయూత అందించడానికి వీలువుతుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ పథకాలు అందకుండా ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోయినా న్నారు.సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఇంటింటి వివరాలు సేకరణ పూర్తి చేశారు. కులగణనలో వివిధ కారణాలతో నమోదు చేసుకోకుండా మిగిలిన వారి కోసం ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు సంబంధిత కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా ఒకరు వెళ్లి వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తారు.కులగణన ప్రక్రియను అన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను సిద్ధం చేసింది. దాదాపు 723 కులాల జాబితాలను ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల వారీగా వర్గీకరించి మొబైల్ యాప్‌లో అనుసంధానించారు. ఓసీ, బీసీ, ఎస్టీ, ఎస్సీ కేటగిరీలో పేర్కొన్న 723 కులాలతో పాటు మరో మూడు కులాలు బేడ జంగం లేదా బుడగ జంగం, పిరమలై కల్లర్ (తేవర్), యలవ కులాలకు సంబంధించిన వారి వివరాలను వేరుగా అదర్స్ కేటగిరిలో సేకరిస్తారు.కులం వివరాలు వెల్లడించడానికి ఆసక్తి చూపనివారికి, కుల పట్టింపులు లేని వారి కోసం నో క్యాస్ట్ కేటగిరీని కూడ కులగణన ప్రక్రియలో చేర్చారు. కులగణన అయా కుటుంబాలు వెల్లడించే వివరాల ఆధారంగా డేటీ నమోదు చేసిన అనంతరం కుటుంబంలో ఎవరైనా ఒకరి నుంచి ఆధార్‌తో కూడిన ఈ -కేవైసీ తీసుకోనున్నారు. ఈ కేవైసీ కోసం బయోమెట్రిక్, ఐరిస్ తదితర విధానాలకు అవకాశం కల్పించారు

సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్ నుంచి మేడిపల్లి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. కేవలం కిలోమీటరు దూరానికి 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతుండడంతో వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. ఐదేళ్లుగా పనులు పూర్తి కావడం లేదని మంత్రి కోమటిరెడ్డి గురువారం నితిన్ గడ్కరీని కలిసి వివరించారు.

## పుస్తక ప్రదర్శన వేదికకు గద్దర్ పేరు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: గద్దర్‌కు పుస్తక ప్రదర్శన కూడా నివాళి అర్పించబోతున్నది. ఆయన పేరుతో వేదికను ఏర్పాటు చేయబోతోంది. సాహిత్యకారులు, పుస్తక ప్రియులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న పుస్తకాల జాతర మరో వారంలో ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ స్టేడియం వేదికగా ఈ నెల 9 నుంచి 19 వరకు 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పుస్తక ప్రదర్శన పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. పుస్తక ప్రదర్శన నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ పుస్తకాల పండుగ ప్రాంగణానికి ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరును, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల వేదికకు ఆధునిక తెలుగు నిఘంటుకర్త ఆచార్య రవ్వా శ్రీహరి పేరు పెట్టనున్నట్లు తెలిపారు.దీంతో ఇప్పుడు గద్దర్ అభిమానులు అభినందిస్తున్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలి

### అర్హులైన వాళ్ళందరికీ పోడు భూములకు పట్టాలు ఇవాలి

కామారెడ్డి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 02: కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయండి. గాంధారి మండల కేంద్రంలో సైత కిషన్ మోర్చా అధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు . సదస్సును ఉద్దేశించి ఎస్ కే యం జిల్లా కన్వీనర్ మోతీరాం నాయక్ మాట్లాడుతూ స్వామినాథ కమిటీ సిఫారసు ప్రకారంగా రైతు పెట్టు బడికి మల్లు 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసి చట్టం చేయాలి అర్హులైన వాళ్ళందరికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ప్రభుత్వ భూమి సాగులో ఉన్న వాళ్ళందరికీ ఆ యొక్క పట్ట పాసుబుక్కులు మంజూరు చేయాలని దొరల దగ్గర ఉన్న ప్రభుత్వ భూములను ప్రతి పేదవాడికి పంచాలని అన్నారు . నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి ప్రతి కార్మికులకు 26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో 16 రకాల నిత్యవసర వస్తువులు పరచాలని అన్నారు. అందరికీ గృహ వసతి కల్పించాలని గుడిసెలు వేసుకున్న వారికి ఇల్లు కట్టించాలని అన్నారు. గిరిజన దళితులు మైనార్టీలపై జరుగుతున్న దాడులు ఆపాలని అన్నారు చద్మల్ మైనింగ్ లో పోయిన భూములను భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాత్ సంఘం శివారులో 119 , 170 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూములు చాలామందికి పోడు భూములకు పట్టాలు రాలేదు . పోడు భూమి సాధనలో ఉన్న వాళ్లందరికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో బూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . 16 న గ్రామీణ బందు ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కమ్మరి సాయిలు, కిషన్ రావు, ప్రకాష్ రాములు, రోజా హేమ్ సింగ్ సాయిలు, బి హరిచంద్, చందర్ నాయక్ ,వందల మంది రైతులు కూలీలు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

### ప్రాంతీయ పార్టీల మెడకు బిగుస్తున్న ఉచ్చు
### ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం
### ఇదే జరిగితే బలపడేది కాంగ్రెస్ మాత్రమే

న్యూఢిల్లీ : ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో అయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కలో÷-పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం అమ్ అద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ అప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల అయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. అప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ఈ క్రమంలో మరోమారు ఇడి అయనను విచారణల పేరుతో పిలుస్తూనే ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ అస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు.

ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు అస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా అయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. అంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బీజేపీ వ్యూహం ఏ విధంగా ఉంటుందన్నదే ముఖ్యం. తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళు తున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే.

# పోలీసుల గంజాయి రవాణా



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిది ఫిబ్రవరి 02: ఏకంగా పోలీసులే గంజాయి రవాణాకు పూనుకున్నారు. ఆరోగ్యం బాగా లేదని లీవ్ పెట్టి మరీ గంజాయి అక్రమ రవాణాకు యత్నించారు. అయితే తెలంగాణ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ గంజాయి స్మగ్లింగ్ దందా నడిపిస్తూ ూూ పోలీసుల చేతికి చిక్కారు. శుక్రవారం తెల్లవారు జామునా బాచుపల్లిలో కారులో గంజాయి తరలిస్తుండగా.. ముందుస్తు సమాచారంతో వారిని పట్టుకున్నారు. 22 కిలోల గంజాయిని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. వారు కాకినాడ మూడవ బెటాలియన్ ఏపీఎస్‌పీకి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అని తెలంగాణ పోలీసులు నిర్ధారించారు. అనారోగ్యం పేరుతో వారు డ్యూటీకి సెలవు పెట్టి.. ఈ పాడు పనికి పూనుకున్నట్లు తెలిపారు. అధిక డబ్బుకు ఆశపడి ఈ చెడు మార్గాన్ని ఎనుకున్నట్లు తెలంగాణ పోలీసులు తెలిపారు.ఆ వాహనంలో ఉన్న వ్యక్తులను ప్రశ్నిస్తే... కాకినాడలోని 3తీట బెటాలియన్ ంఖూఖ చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ అని తేలింది. వీళ్లిద్దరు గంజాయి స్మగ్లింగ్‌లో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు అనే ఆశతో ఈ పని చేసినట్టు విచారణలో బయటపడింది. ఆరోగ్యం బాగాలేదనే మిషతో సెలవు పెట్టి మొదటిసారిగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ పోలీసులకు చిక్కారు. ప్రస్తుతం ఈ కేసు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతుంది. మరోవైపు డ్రగ్స్‌తో పట్టుబడ్డ లావణ్యకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసు మొత్తం లావణ్య చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె బ్యాక్‌గ్రౌండ్ తవ్వితీస్తున్నారు పోలీసులు. విజయవాడ నుంచి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చింది లావణ్య. జల్సాలకు అలవాటుపడి టాలీవుడ్‌లో ఛాన్సల కోసం యత్నించింది. మ్యూజిక్ టీచర్‌గా పనిచేస్తూ చిన్న సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. షార్ట్ ఫిలిమ్స్‌లో హీరోయిన్‌గా నటిస్తూ జల్సాలకు అలవాటు పడింది లావణ్య. ఒక హీరోకు పరిచయమై లవర్‌గా మారింది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అనుమానితురాలుగా ఉన్న లావణ్య.. చిత్ర పరిశ్రమలో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. లావణ్య సోషల్ మీడియా అకౌంట్‌లతో పాటు వ్యక్తిగత చాట్ పరిశీలిస్తున్నారు. లావణ్యకు చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కోర్టు అనుమతితో లావణ్యను కస్టడీలోకి తీసుకొని విచారించేందుకు సిద్ధమయ్యారు పోలీసులు.

# పార్టీ మారే ఆలోచనలో వసంత



**విజయవాడ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02:** మైలవరం వైసీపీలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. శనివారం ఏలూరులో జరిగే సిద్ధం సభకు నియోజక వర్గం నుంచి కార్యకర్తలు, నేతలను పంపే పనికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దూరంగా ఉన్నారు. జన సమీకరణ చేసేది లేదని ఆయన పార్ట నేతలకు చెప్పారు. దీంతో వైసీపీ అధిష్ఠానం రంగంలోకి దిగింది. ఎంపీ కేశినేని నాని, నియోజకవర్గ ఇన్‌చార్జి పడమట సురేశ్ బాబుకు బాధ్యతలు అప్పగించి, సిద్ధం సభకు మైలవరం నుంచి భారీగా జన సమీకరణ చేయాలని వైసీపీ అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. మైలవరం నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లతో కేశినేని నాని, సురేశ్ బాబు సమావేశమయ్యారు. వసంత వైసీపీ వీడనున్నారని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. తాజా ఘటనలతో మరోమారు ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. వైసీపీలో ఎమ్మెల్యే స్థానాల మార్పుల కారణంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అధిష్ఠానంపై ఆగ్రహంతో ఉన్నారని సీఎంతో మాట్లాడటానికి కూడా ఆయన ఇష్టపడటం లేదని ప్రచారం జరిగింది. ఇప్పటికే మంత్రి జోగి రమేశ్‌తో విభేదాలు ఉండడం, ఇప్పుడు మరో సమస్య రావడంతో వసంత కృష్ణప్రసాద్ అసంతృప్తితో ఉన్నారు. వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారతారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు తన్నులాటకు దిగటంతో క్యాడర్‌లో గందరగోళం ఏర్పడింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే ఇదే నియోజకవర్గంలో సొంత పార్టీకి చెందిన నేతలు గ్రూపులుగా ఏర్పడటం పై జగన్ మోహన్ రెడ్డి సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ ఉండగా, అదే నియోజకవర్గంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఏకైక మంత్రిగా ఉన్న జోగి రమేష్ కూడా జోక్యం చేసుకుంటున్నారు. తన పాత నియోజకవర్గం కావటం, తన తండ్రి ఇతర కుటుంబ సభ్యులు సైతం అదే నియోజకవర్గంలో పార్టీ కోసం ఆవిర్భావం నుంచి కష్టపడటంతో జోగి రమేష్ మైలవరం నియోజకవర్గంపై మనస్సు పెట్టుకున్నారు.అక్కడ జోగి రమేష్ వర్గం ఒకటి ఏర్పడి, స్థానిక శాసన సభ్యుడిగా ఉన్న వసంత కృష్ణప్రసాద్ కు వ్యతిరేకంగా పని చేయటం ఆరంభించారు. ఇది వసంతకు ఇబ్బందిగా మారింది. ఒకే పార్టీలో ఉండి కూడా స్థానిక శాసన సభ్యుడికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపట్టటం అదే సమయంలో జోగికి మంత్రి పదవిని కూడా ఇప్పించటంతో వసంత అవమానంగా భావించారు. మైలవరంలో మంత్రి జోగి రమేష్, శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ మధ్య విభేదాలపై ఇరువురు నేతలు బాహాటంగానే కామెంట్స్ చేసుకున్నారు. అయితే ఈ వ్యవహారంపై పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పంచాయితీ కూడా చేశారు. అయినా ఇరువురు నేతలు తమ వైఖరిని మార్చుకోలేదు. అయితే ఇంత జరిగినా హైకమాండ్ జోగి రమేష్ కే అండగా ఉందన్న భావనతో వసంత కృష్ణ ప్రసాద్ పార్టీకి గుడ్ బై చెప్పాలని అనుకునంటున్నట్లుగా తెలుస్తోంది.

చేయాలని డిమాండ్ చేశారు. 2011లో తమ ప్రభుత్వం తొలిసారి అధికారం చేపట్టినప్పటినుంచి కేంద్రం నిధులు ఎలా వినియోగించిందన్న పత్రాలను సమర్పించామని మమత చెప్పారు. 'మేం అధికారంలోకి రాకముందు వామపక్ష ప్రభుత్వ పాలనలో జరిగిన దానికి మేం ఎందుకు బాధ్యత వహించాలి?' అని ఆమె ప్రశ్నించారు. అంతకుముందు డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన దీదీ.తన పార్టీ నేతలతో కలిసి మైదాన్ ప్రాంతంలో నిరసన కొనసాగించారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే స్థానాలపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. 300 సీట్లలో కనీసం 40 స్థానాలు కూడా గెలుస్తారో లేదో కూడా అనుమానమేనంటూ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో మమత ఈ వ్యాఖ్యలు చేశారు.300 సీట్లలో పోటీ చేయమని కాంగ్రెస్‌కు చెప్పా. వాళ్లు వినలేదు. ఇప్పుడు ముస్లిం ఓటర్ల కోసం రాష్ట్రానికి (బెంగాల్) రెక్కలు కట్టుకుని వచ్చారు. ఇక్కడ రెండు సీట్లు (లోక్‌సభ) ఇస్తామని ఆఫర్ చేశాను. కానీ వాళ్లు మరిన్ని కావాలని అడిగారు. అప్పుడు ఒకే మాట చెప్పాను. 42 సీట్లలో పోటీ చేయమని అన్నాను. తోసివుచ్చారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర' కోసం పశ్చిమబెంగాల్‌లోకి కాంగ్రెస్ అడుగుపెట్టినా 'ఇండియా' కూటమి భాగస్వామిగా తనకు కనీస సమచారం ఇవ్వలేదని ప్రభుత్వ యంత్రాంగం నుంచే తనకు ఆ విషయం తెలిసిన మమత చెప్పారు. ర్యాలీ సజావుగా సాగేలా చూడాలని డెరిక్ ఒబ్రెయిన్‌ను కోరారని అలాంటప్పుడు బెంగాల్ రావాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. చేతనైతే గతంలో కోల్పోయిన వారణాసి నియోజకవర్గంలో బీజేపీని ఓడించాలన్నారు. 'మణిపూర్ మంటల్లో తగులబడుతున్నప్పుడు మీరెక్కడున్నారు? మేము ఒక టీమ్‌ను పంపాం. అక్కడ మహిళను వివస్త్రగా నడిపించారు. 200 చర్చిలు తగులబెట్టారు. ఇప్పుడు వాళ్లు టీ దుకాణాల దగ్గర ఫోటోషూట్స్‌లో పాల్గొంటున్నారు. వాళ్లు వలస పక్షులు' అంటూ కాంగ్రెస్‌పై మమత నిప్పులు చెరిగారు.



వర్ధమాన దేశాల వనరులు కొల్లగొట్టేందుకు పోటీ పడుతుంటాయి సామ్రాజ్యవాద దేశాలు! తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు, పెట్టుబడిదారీ దేశాలు ముదిరి సామ్రాజ్యవాద దేశాలుగా విస్తరిస్తాయి. అవి ఆయా దేశాల్లో తమ అనుకూల ప్రభుత్వాలను బలపరుస్తూ, అడ్డం తిరిగిన వాటిని కూల్చేస్తుంటాయి. ఈ విద్యలో ప్రపంచాగ్ర రాజ్యంగా ఆరితేరింది అమెరికా!

'ప్రజాస్వామ్యం-స్వేచ్ఛ-పౌరహక్కులను, పవిత్ర ఆశయాలు'గా తన రాజ్యాంగంలో పొందుపరుచుకున్న అమెరికా, కారుచౌకగా చమురును కొల్లగొట్టేందుకు అరబ్బు దేశాల్లో మాత్రం తన చెప్పుచేతల్లో ఉండే నియంతలను ప్రోత్సహిస్తూ, అక్కడి ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేతకు తోడ్పడుతుంది. తాను పెంచి పోషించిన నియంతలు, ఉగ్రవాదులైనా సరే, తమకు అడ్డం తిరిగినప్పుడు తన మీడియా ద్వారా వాళ్లను భయానక నియంతలుగా, లోకకంటకులుగా డప్పు వేయించి మరీ హతమార్చుతుంది అమెరికా.

ఉదాహరణకు గతంలో అఫ్ఘనిస్థాన్ నుంచి రష్యాను వెళ్లగొట్టేందుకు బిన్‌లాడెన్ నేతృత్వంలోని అల్‌ఖైదాను పోషించిన అమెరికా, అది బూమరాంగై ట్విన్ టవర్స్‌ను కూల్చాక, వేటాడి మరీ బిన్‌లాడెన్‌ను హతమార్చింది. అలాగే ఆయా దేశాల్లో తనకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రభుత్వాలను కూల్చటానికైనా, సదరు నేతలను హతమార్చటానికైనా వెనుకాడదు. అందుకు తనను అడ్డుకునే ఐరాస తీర్మానాలనైనా, మెజారిటీ దేశాల అభ్యంతరాలనైనా, అంతర్జాతీయ న్యాయస్థానాల తీర్పులనైనా, తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. అందుకు అనేక ఉదాహరణలున్నాయి. అయినా సరే, తన చమురు నిక్షేపాల్లో 66 శాతం మధ్యధరా ప్రాంతంలోనే ఉన్నాయి. పాలస్తీనాతో సహా అక్కడున్నవన్నీ అరబ్ దేశాలే. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ మారణకాండ, ఐరోపా దేశాల దాడులతో తల్లడిల్లిన యూదులు తమ పూర్వీకుల నివాసమంటూ పాలస్తీనాకు చేరి, అరబ్బుల ఆశ్రయాన్ని పొందారు. బ్రిటన్ సహకారంతో పాలస్తీనాలోనే ఒక పక్కన యూదు రాజ్యాన్ని (ఇజ్రాయెల్) నెలకొల్పుకొన్నారు. క్రమంగా ఐరాస పరిధిలోని జెరూసలేంతో సహా 78 శాతం పాలస్తీనాను దురాక్రమించింది ఇజ్రాయెల్.హమాస్ ఉగ్రవాదులను హతమార్చడమే మా లక్ష్యమంటూ, గాజాపై నిర్విరామంగా బాంబుల వర్షం కురిపిస్తున్నది ఇజ్రాయెల్. నాడు హిట్లర్ మారణకాండకు బలైన యూదుల వారసులు.. నేడు అంతకన్నా కిరాతకంగా అరబ్బులను హతమార్చడం శోచనీయం. ఇప్పటికే అక్కడ 25 వేల మంది చనిపోగా,65 వేల మందికిపైగా క్షతగాత్రులయ్యారు.

ఇజ్రాయెల్ మారణకాండను ఐరాసలో అమెరికా, 40కి పైగా దాని మిత్రదేశాలు సమర్థించినా, 153 దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయ న్యాయస్థానాన్ని దక్షిణాఫ్రికా ఆశ్రయించడం గమనార్హం. ఉగ్రవాదుల నిర్మూలన కోసమే ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తున్నామంటూ సమర్థించుకుంటున్న అమెరికా.. 1990ల్లోనే 'టెర్రరిస్టు స్టేట్'గా ఐరాస ప్రకటించిన ఇజ్రాయెల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయం ఎందుకు చేస్తున్నది? హమాస్ ఉగ్రవాదులను హతమార్చటానికే మా దాడులు అని అంటున్నా, గాజా, వెస్ట్‌బ్యాంక్‌లలోని అరబ్బులను హతమార్చి, వెళ్లగొట్టి, పాలస్తీనాను సంపూర్ణ యూదు రాజ్యంగా మార్చాలన్నదే ఇజ్రాయెల్ అంతర్యం. ఐరాస, అంతర్జాతీయ న్యాయస్థానాలు సైతం అసహాయులుగా మారిన నేపథ్యంలో, తలుపులన్నీ మూసి కొట్టబోతే పిల్లే, పులిలా తిరగబడిన విధంగా పాలస్తీనా విముక్తి కోసం తిరగబడ్డ గెరిల్లా యోధుల బృందమే హమాస్. అటువంటి హమాస్ మిలిటెంట్లు 5 వేల మందిని వెస్ట్‌బ్యాంక్‌లోని అరబ్బులు కూడా తమ దేశాలను ఆశ్రయిస్తే, అది తమకు మరింత భారమవుతుందని అరబ్ దేశాలు ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే ఎర్రసముద్రం గుండా వెళ్లే అమెరికా, దాని మిత్రదేశాల రవాణా నౌకలపై హౌతీలు దాడి చేయగా, ఇజ్రాయెల్‌పై లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా నేరుగా దాడులకు దిగింది. జాతి వైరానికి స్వస్తిపలికి సౌదీ, ఇరాన్ సత్సంబంధాలను నెలకొల్పుకొన్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్ నిఘా కేంద్రాలపై దాడులు చేసింది. ప్రతిగా అమెరికా, బ్రిటన్ దేశాలు హౌతీలపై దాడికి దిగాయి. ఈ పరిస్థితులు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా? అన్న భయాన్ని కలిగిస్తున్నాయి.

యుద్ధాలకైనా, ఉగ్రవాదులకైనా బీజం పడేది అగ్రరాజ్యాల అత్యాశ, అణచివేత ధోరణుల వల్లనేనని స్పష్టమవుతున్నది. 'నిరంతర అణచివేత బాధితుల్లో తెగింపునకు బీజం వేస్తుంది. రోజూ చస్తూ బతకటం కన్నా, బతకటం కోసం చద్దాం అన్న తెగింపు బాధిత హృదయాల్లో జ్వలిస్తే తద్వారా జరిగే దారుణాలను ఊహించలేం, నిరోధించలేం' అన్నారు దార్శనిక నేత కెన్నడీ. అది అక్షర సత్యమనటానికి నిదర్శనాలివే. ప్రపంచంలోకెల్లా మిక్కిలి సమర్థవంతమైన నిఘా వ్యవస్థను కలిగిన అమెరికా, నాడు ట్విన్ టవర్స్‌పై అల్‌ఖైదా దాడి చేస్తుందని ఊహించిందా? నిరోధించగలిగిందా? అలాగే రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన క్షిపణి నిరోధక ఐరన్‌డోమ్‌ను నిఘా వర్గాలను కలిగిన ఇజ్రాయెల్.. తమ దేశంపై హమాస్ మెరుపు దాడికి దిగుతుందని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా? అగ్రరాజ్యాధి నేతలతో సహా ప్రపంచ దేశాధినేతలంతా ఆలోచించాల్సింది యుద్ధాల గురించి కాదు, తక్షణం పాలస్తీనాకు విముక్తి కలిగించే దిశగా ఆలోచించాలి. ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజలందరికీ కూడు, గూడు, విద్య, వైద్యాలకు భరోసా కల్పించే విధంగా ఆలోచించాలి. ఆచరించాలి. తద్వారానే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుంది. ప్రపంచాధినేతలారా ఇదే, ఇదే, ఇదే సార్వత్రిక సత్యం. సర్వేజనా సుఖినో భవంతు, విశ్వశాంతిర్భవేత్!

# తలనొప్పిగా మారిన స్థానాలు

## ఐదో జాబితాపై కొనసాగుతున్న కసరత్తు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 02:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వెళ్తోంది. నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇంచార్జిల మార్పుపై వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. మరో వైపు ఇప్పటికే ఎన్నికల శంఖారావం కూడా పూరించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.బొబ్బిలిలో సిద్ధం సభ ద్వారా సమరశంఖం పూరించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. మరో నాలుగు ప్రాంతాల్లో సభలు పెట్టేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో పాగా వేయాలనేదీ ముఖ్యమంత్రి జగన్ టార్గెట్‌గా పెట్టుకున్నారు. దానికి అనుగుణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాల్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. కొంత మంది ఎమ్మెల్యేలను ఒకచోట నుంచి మరో చోటుకి మారుస్తున్నారు. మరికొంత మందికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. ఇక, లోక్ సభ స్థానాల విషయంలో కూడా ఆచితూచి అడుగులు వేస్తున్నారు వైఎస్ జగన్. కొంతమంది ఎమ్మెల్యేలను ఎంపీ అభ్యర్థులుగా పంపిస్తున్నారు. మరికొంత మంది ఎంపీలను ఈసారి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలుగా నియమించారు. ఆయా అభ్యర్థులపై వచ్చిన సర్వే నివేదికలు, పనితీరు ఆధారంగా ఈ మార్పులు చేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. స్థానికంగా ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో పాటు పార్టీ కేడర్‌ను కలుపుకునిపోవడంలో విఫలమైన అభ్యర్థుల విషయంలో పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చాలా చోట్ల అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఇంచార్జిలను కూడా మార్పు చేశారు.ఇప్పటివరకూ మొత్తం నాలుగు జాబితాలు ప్రకటించింది వైఎస్సార్‌సీపీ. మొత్తం 68 స్థానాలకు ఇంచార్జిలను మార్పు చేశారు. వీటిలో 58 అసెంబ్లీ స్థానాలుండగా, మరో 10 ఎంపీ స్థానాలున్నాయి. జనవరి 18వ తేదీన నాలుగో విడత జాబితాను ప్రకటించింది వైసీపీ అధిష్టానం. అప్పటి నుంచి ఐదో విడత జాబితాపై పార్టీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. అయితే, కొన్ని స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో వైసీపీ అధిష్టానం తలలు పట్టుకుంటుంది. సామాజిక సమీకరణాలతో పాటు గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పార్టీకి తలనొప్పిగా మారింది. దీంతో ఆయా స్థానాల్లో అభ్యర్థులపై కసరత్తు కొలిక్కి రావడం లేదు. కసరత్తు పూర్తికాకపోవడంతో ఐదో విడత అభ్యర్థుల ప్రకటన రోజురోజుకూ ఆలస్యం అవుతుంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మార్పులో భాగంగా ఇప్పటివరకూ 58 అసెంబ్లీ స్థానాలతో పాటు 10 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను మార్పు చేశారు. మిగిలిన 13 ఎంపీ స్థానాల్లో మూడు స్థానాల్లో ఎలాంటి మార్పు లేదని తెలుస్తోంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ స్థానాలు పదిలంగానే ఉన్నాయి. ఇక, మిగిలిన పది స్థానాల అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి తలనొప్పిగా మారింది. వీటిలో ఒకట్రెండు స్థానాలకు క్లారిటీ వచ్చిందని తెలిసింది. మిగిలిన ఏడెనిమిది స్థానాలకు పలువరు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.అలాగే అసెంబ్లీ స్థానాల విషయంలో కూడా కొన్ని మార్పులు చేద్దామనుకున్న స్థానాలను సిట్టింగ్‌లకే ఇచ్చేలా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో బొబ్బిలి సిట్టింగ్ ఎమ్మెల్యే అప్పలనాయుడుకు తిరిగి కేటాయించే చాన్స్ ఉంది. ఇక్కడ కొప్పుల వెలమ అభ్యర్థిని రంగంలోకి దించాలని అనుకన్నప్పటికీ సరైన అభ్యర్థి దొరక్కపోవడంతో అప్పలనాయుడును కొనసాగించే అవకాశం కనిపిస్తుంది. ఇక, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కు తిరిగి ఇదే స్థానం ఖరారయ్యే అవకాశం ఉంది. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కు తిరిగి అక్కడే సీటు కేటాయించే అవకాశం ఉంది.ఇక ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాలేదు. విజయనగరం ఎంపీగా మజ్జి శ్రీను అనుకున్నప్పటికీ ఈయన స్థానంలో చంద్రశేఖర్ పేరు వినిపిస్తుంది. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా మంత్రి గుడివాడ అమర్నాధ్ పేరు వినపడుతుంది. ఇక కాకినాడ పార్లమెంట్



స్థానానికి చలమలశెట్టి సునీల్ పేరు దాదాపు ఖరారయినట్లేనని తెలుస్తోంది. రాజమండ్రి ఎంపీగా జక్కంపూడి రాజా పేరు పరిశీలించినప్పటికీ వెలమ సామాజిక వర్గం అభ్యర్థి కోసం పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అమలాపురం ఎంపీగా ఎలీజా అనుకున్నప్పటికీ ఆయన స్థానంలో మరొకరి కోసం అధిష్టానం పెద్దలు వెతుకుతున్నారు.మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జిగా అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేరు పరిశీలనలో ఉంది..గుంటూరు స్థానానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు పేరు మొదట్లో పరిశీలించినా, ఆయన వద్దనుకున్నట్లు తెలిస్తోంది. అందుకే మరో బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ దాదాపు ఖరారయినట్లే అనిసమాచారం.నంద్యాల టిక్కెట్‌ను మైనార్టీలకు ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిశెట్టి వేణుగోపాల్ లేదా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ పెద్దల నుంచి అందుతున్న సమాచారం. ఈ స్థానాలపై కసరత్తు కొలిక్కి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాతే ఐదో జాబితా విడుదల చేసేలా వైఎస్సార్సీపీ అధిష్టానం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జాబితాతో మొత్తం అభ్యర్థుల మార్పులు చేర్పులుకు ఫుల్ స్టాప్ పెట్టనున్నట్లు సమాచారం.

## వైసిపి ఐదో జాబితా విడుదల

అమరావతి యదార్థవాది ఫిబ్రవరి2: పార్లమెంట్, అసెంబ్లీ వైకాపా ఇన్‌ఛార్జిల మార్పు పక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఐదు జాబితాలను విడుదల చేసిన ఆ పార్టీ.. శుక్రవారం రాత్రి నాలుగు పార్లమెంట్, 6 అసెంబ్లీ స్థానాలకు 10 పేర్లతో ఆరో జాబితాను ప్రకటించింది.

పార్లమెంట్ ఇన్‌ఛార్జిలు..

- నర్సాపురం - అడ్వకేట్ గూడూరి ఉమాబాల
- గుంటూరు - ఉమ్మారెడ్డి వెంకటరమణ
- రాజమహేంద్రవరం - గూడూరి శ్రీనివాస్
- చిత్తూరు (ఎస్సీ) - ఎన్.రెడ్డప్ప

అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు..

- మైలవరం - సర్నాల తిరుపతిరావు యాదవ్
- మార్కాపురం - అన్నా రాంబాబు
- గిద్దలూరు - కె.నాగార్జున రెడ్డి
- నెల్లూరు సిటీ - ఎండీ ఖలీల్ (డిప్యూటీ మేయర్)
- జీడీ నెల్లూరు - కె.నారాయణస్వామి
- ఎమ్మిగనూరు - బుట్టా రేణుక

## సెంట్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

సిమ్లా ఫిబ్రవరి2: హిమాచల్ ప్రదేశ్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోలన్ జిల్లాలోని బద్దీ ప్రాంతంలో ఫెర్ఫ్యూమ్ ఫ్యాక్టరీలో శుక్రవారం (ఫిబ్రవరి 2) న ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపించంతో భారగా పొగ, మంటలు ఎగిసిపడ్డాయి. ఎన్డీఆర్ ఎఫ్,అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలార్పుతున్నారు. ఈ ప్రమాదంలో 19 మంది గాయాపడ్డారు. ఇప్పటివరకు ప్రమాదం నుంచి 41 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ సిద్ధాంతాలను విభేదించేవారు వెళ్లినా ఫర్వాలేదు

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు




కోల్‌కతా ఫిబ్రవరి2: కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండేవారు తమ పార్టీలో నుంచి వెళ్లిపోయినా తమకు ఎటువంటి ఇబ్బంది లేదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ తాను చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో 'డిజిటల్ మీడియా వారియర్స్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వ శర్మ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హిమంత, మిలింద్ దేవరా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌కు విడిచిపెట్టాలకున్నానని తెలిపారు. వారు పార్టీ నుంచి వెళ్లిపోవటం వల్ల ఇబ్బంది ఏం లేదన్నారు. వారి పార్టీ మార్పు సరైందేనని తెలిపారు. హిమంత విచిత్రమైన రాజకీయనాయుడని.. అతని వంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు సరిపోడని అన్నారు. అతను ముస్లింలపై చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని తెలిపారు. తాను రక్షించాలనుకుంటున్న విలువలకు అతని వ్యాఖ్యలు చాలా వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల అస్సాం సీఎం హిమంత, రాహుల్ గాంధీ.. తీవ్రమైన విమర్శ, ప్రతివిమర్శలకు దిగిన విషయం తెలిసిందే. రాహుల్ 'భారత్ జోడో న్యాయ యాత్ర' ద్వారా అస్సాంలో అలజడి సృష్టించాలని చూశారని విమర్శించారు. దీంతో అత్యంత అవినీతిపరుడైన సీఎం.. హిమంత అని రాహుల్ గాంధీ మండిపడ్డ విషయం తెలిసిందే. ఇటీవల మహారాష్ట్రలో కీలక నేత అయిన మిలింద్ దేవరా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేవలో చేరిన విషయం తెలిసిందే. ముంబై సౌత్ నియోజకవర్గానికి సంబంధించి.. ఇండియా కూటమి సీట్ల పంపకాల్లో అసంతృప్తికి గురై పార్టీ మారిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విలువలు లేని అటువంటి నేతలు వెళ్లిపోవటం అనేది ప్రతిపక్ష ఇండియా కూటమిపై కూడా ఎటువంటి ప్రభావం పడదని రాహుల్ గాంధీ తెలిపారు.

## మీడియాను మేనేజ్ చేయడంలో బాబు: వైవి

విశాఖపట్నం ఫిబ్రవరి2: వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అంటూ వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తప్పుడు రాతలతోబాబు అనుకూల పత్రిక పబ్బం గడుపుతున్నాడని మండిపడ్డారు. మార్గదర్శి కేసు విచారణ జరిగితే శిక్ష తప్పదని రామోజీ భయపడుతున్నాడని వ్యాఖ్యానించారు. విచారిస్తే బెడ్ మీద పడుకొని యాక్టింగ్ చేస్తారంటూ ఎద్దేవా చేశారు. న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కాగా, సుప్రీంకోర్టులో మార్గదర్శికి బిగ్ షాక్ తగిలింది. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు సంబంధించిన కేసులను తెలంగాణకు బదిలీ చేయాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఏపీలో నమోదైన కేసులను బదిలీ చేయడానికి తగిన కారణాలేవీ కనిపించడం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని

పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ అమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపథ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసుకోవాలని అని అంటున్న అమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు అమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి అమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.

# టిల్లు స్క్వేర్ సాలిడ్ గా స్టార్ట్ చేస్తారా..?



అంతకుముందు సైడ్ రోల్స్, విలన్ రోల్స్ చేసిన సిద్ధు జొన్నలగడ్డ కృష్ణ అండ్ హిస్ లీల సినిమాతో ఒక మార్క్ సెట్ చేసుకున్నాడు. అ తర్వాత విమల్ కృష్ణ డైరెక్షన్లో తెరకెక్కిన డీజే టిల్లు సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. 6 ఇయర్స్ టు 60 ఇయర్స్ ఎంజాయ్ చేసేలా చేసిన డీజే టిల్లు సినిమా సిద్ధుకి ఒక రేంజ్ పాపులారిటీ తీసుకొచ్చింది. 2022 లో సూపర్ హిట్ సినిమాల్లో ఒకటైన డీజే టిల్లు ఆ క్రేజ్ ని కొనసాగించేలా టిల్లు స్క్వేర్ సినిమా అనౌన్స్ చేశాడు. సీక్వెల్ కి డైరెక్టర్ గా మల్లిక్ రాం పనిచేస్తున్నారు. డీజే టిల్లు కన్నా డబుల్ ఫన్ తో టిల్లు స్క్వేర్ రాబోతుంది. ఈ సినిమాలో అందాల భామ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తుంది. అల్రెడీ టిల్లు స్క్వేర్ ప్రచార చిత్రాలు కూడా సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. కొన్నాళ్లుగా రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న టిల్లు స్క్వేర్ సినిమా ఫైనల్ గా మార్చి 29న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా విషయంలో చిత్ర యూనిట్ అంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మార్చి నెల ఆఖరికి రిలీజ్ ప్లాన్ చేసిన టిల్లు ఇక సినిమా ప్రమోషన్స్ ని సాలిడ్ గా స్టార్ట్ చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ నాగ వంశీ, టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ ఈ ప్రమోషన్స్ మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నారట. యూత్ లో డీజే టిల్లు మీద ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా టిల్లు స్క్వేర్ రాబోతుంది. అయితే రిలీజ్ కు నెల రోజుల ముందు నుంచే టిల్లు స్క్వేర్ ప్రమోషన్స్ హడావిడి చేయనున్నారు. ఈ ప్రమోషన్స్ సినిమాపై బజ్ మరింత పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు. టిల్లు స్క్వేర్ లో హీరోయిన్ గా చేస్తున్న అనుపమ పరమేశ్వరన్ కి కూడా యూత్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. సినిమాలో అమ్మడి నెక్స్ట్ లెవెల్ గ్లామర్ షో ఉండబోతుందని తెలుస్తుంది. సిద్ధు, అనుపమ జోడీ ప్రేక్షకులను అలరిస్తుందని అంటున్నారు. అల్రెడీ టిల్లు స్క్వేర్ నుంచి వచ్చిన టిల్లన్న సాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి టిల్లు స్క్వేర్ కచ్చితంగా వేరే లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. టిల్లు స్క్వేర్ రిలీజ్ కూడా భారీగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. ఈ ఊపు చూస్తుంటే సిద్ధు ఈసారి టిల్లు స్క్వేర్ తో నెవర్ బిఫోర్ హిస్ కెరీర్ అనే రేంజ్ లో కలెక్షన్స్ నెంబర్స్ చూసేలా ఉన్నాడు.

# సలార్ -2 లో డార్లింగ్ ప్రాణ స్నేహితుడు!

'సలార్' ఏ రేంజ్ హిట్ అందుకుందో తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో ఉన్న డార్లింగ్ ప్రభాస్ కి 'సలార్' రూపంలో సాలిడ్ హిట్ పడింది. యాక్షన్ ఎంటర్ టైనర్ ప్రేక్షకులకు బిగ్ ట్రీట్ లా నిలిచింది. సీజ్ ఫైర్ టార్గెట్ 1000 కోట్లు పెట్టుకున్నా 700 కోట్ల వసూళ్లతో సత్తా చాటింది. ఇక 'సలార్ -2' ఇంకా బాగుంటుం దని..అసలైన ఆర్మీ అందులో ఉంటుందని డార్లింగ్ ఇప్పటికే హింట్ ఇచ్చేసాడు. బ్యాక్ టూ బ్యాక్ భారీ యాక్షన్ సన్నివేశాలతో థియేటర్లు మోతెక్కిపోవడం ఖాయం. మరి ఇలాంటి ప్రతిష్టా త్మక ప్రాజెక్ట్ లో డార్లింగ్ ప్రాణ స్నేహితుడు కూడా తోడైతే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఆ కిక్కే..మజా వేరుగా ఉంటుంది అని చెప్పాలా? మరి అందుకు ప్రశాంత్ నీల్ రంగం సిద్ధం చేస్తున్నాడా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని నవంబర్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాడు. కథలో అవసరమైన మార్పులు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. సినిమాలో ఓ కీలక మైన పాత్రలో ప్రభాస్ స్నేహితుడు మ్యాచో స్టార్ గోపీచంద్ ని కూడా తీసుకుంటున్నట్లు తెలిసింది. అయితే ఎలాంటి పాత్ర కి తీసుకుంటున్నారు. పాత్ర స్వభావం ఏంటి? అన్నది క్లారిటీ లేదుగానీ గోపీచంద్ తో ఓ పాత్ర చేయించాలి అన్న ఐడియా మాత్రం డార్లింగ్ ఇచ్చినట్లే వినిపిస్తుంది. సలహా బాగానే ఉంది. అందుకు గోపీ చంద్ కూడా ఒప్పుకోవాలి. ఇద్దరు ఎలాంటి స్నేహితులు అన్నది చెప్పాల్సిన పనిలేదు. సినిమా పరిశ్రమకు రాక ముందు నుంచే స్నేహితులు. అ తర్వాత ఇద్దరు ఎంట్రీ ఒకేసారి జరిగింది. ఒకరు హీరో అయితే మరోకరు విలన్ అయ్యారు. అదే 'వర్షం' చిత్రంలో. ఆసినిమా అప్పట్లో ఎంత గొప్ప విజయం సాధించిందో తెలిసిందే. తర్వాత మళ్లీ ఆ కాంబినేషన్ లో సినిమా రాలేదు. తాజాగా ప్రభాస్ ప్రపోజల్ తో గోపీచంద్ పేరు తెరపైకి వస్తుంది. ఇప్పటివరకూ గోపీచంద్



పాన్ ఇండియా సినిమా చేయలేదు. రీజనల్ మార్కెట్ లోనూ అయన డిమాండ్ వీక్ గానే ఉంది. ఈ నేపథ్యంలో స్నేహితుడిని లేపడం కోసం డార్లింగ్ ఇలా ప్లాన్ చేస్తున్నాడా? అన్నది గెస్ చేయలేనిదే.

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు నటి రష్మిక



రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మిక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది. ఈమధ్యనే రష్మిక నటించిన హిందీ సినిమా 'యానిమల్' చాలా పెద్ద విజయం సాధించి రష్మిక కి మంచి పేరు తీసుకు వచ్చింది. రణబీర్ కపూర్ ఇందులో కథానాయకుడు, సందీప్ వంగ దర్శకుడు. తెలుగులో కూడా కొన్ని పెద్ద ప్రాజెక్టులు రష్మిక చేతిలో వున్నాయి.

# బలగం తరవాత మరో గ్రామీణ నేపథ్యం



## ప్రజలకు దగ్గరగా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

యువ నటుడు సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' సినిమాతో వచ్చీరాగానే జాతీయ అవార్డు గెలుచుకుంది. తరువాత 'రైటర్ పద్మభూషణ్' అనే సినిమాలో కూడా కథానాయకుడిగా చేసాడు, ఆ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది, కానీ నిర్మాతకి డబ్బులు వచ్చాయి అన్నారు. ఇప్పుడు అదే సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంతకు ముందు అతని రెండు సినిమాలకి ఇద్దరు కొత్త దర్శకులు పరిచయం అయితే, ఈ సినిమాతో దుష్యంత్ అనే ఇంకో దర్శకుడు పరిచయం అయ్యాడు. ఈ సినిమాకి గీత ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ వెనకాల నిలుచుంది. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకి నిర్మాత. ప్రముఖ నిర్మాత గీత ఆర్ట్స్ బన్నీ వాస్, దర్శక నిర్మాత వెంకటేష్ మహాలు ఈ సినిమాకి సమర్పకులుగా వున్నారు. ఈ సినిమా కథా నేపధ్యం దర్శకుడు దుశ్యంత్ తన స్వీయ అనుభవాలు, అలాగే తన ఊర్లో జరిగిన కొన్ని నిజ సంఘటనల ఆధారంగా తీశానని విడుదలకి ముందు చెప్పారు. నటి శరణ్య ఇందులో ఇంకో ప్రధాన పాత్ర పోషించింది. ఈ కథ ఒక పీరియడ్ డ్రామా అంటే 2007 ప్రాంతంలో అంబాజిపేట అనే గ్రామంలో జరిగినది. ఆ ఊర్లో పెద్ద మనిషిగా వున్న వెంకట్ (నితిన్ ప్రసన్న), అదే వూర్లో చాలామందికి అప్పులు ఇచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటూ ఉంటాడు. అలా వూర్లో చాలామందిని తన గుప్పిట్లో పెట్టుకుంటాడు. అతని దగ్గర డబ్బులు తీసుకున్న ఆ ఊరి గ్రామస్థులు కొందరు అతను అసలు డబ్బులు ఎప్పుడు కట్టమంటాడా అని అతనికి భయపడుతూ బతుకుతూ ఉంటారు. అదే గ్రామంలో మల్లి (సుహాస్) తన కులవృత్తిని చేసుకుంటూనే మ్యారేజి బ్యాండులో పని చేస్తుంటాడు. అతను అక్క పద్మ (శరణ్య) కవలలు, పద్మ చదువుకున్నది, అందుకని అదే ఊర్లో వున్న స్కూల్ లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంటుంది. పద్మకు వుద్యోగం ఇప్పించింది వెంకట్ అని, అతనికి పద్మకి మధ్య ఏదో సంబంధం ఉందని ఊరంతా పుకార్లు నడుస్తుంటాయి. ఇదిలా ఉండగా మల్లి, వెంకట్ చెల్లి లక్ష్మి (శివానీ) ని ప్రేమిస్తాడు, అమెకి కూడా మల్లి అంటే ఇష్టం. మల్లి, పద్మ ల పుట్టినరోజు నాడు ఒక సంఘటన జరుగుతుంది, అది ఇంకో సంఘటనకి దారితీస్తుంది. ఇక ఇక్కడ నుండి కథ మొదలవుతుంది. ఆరోజు ఏమైంది, డబ్బు, పరపతి, అధికులం అనుకున్న వెంకట్ ఏమి చేసాడు, అతను చేసిన పనికి మల్లి, పద్మలు ఎలా ప్రతిస్పందించారు, లక్ష్మి, మల్లిల ప్రేమ సఫలం అయిందా, చివరకి ఈ సంఘటనలు అన్నీ ఎటు దారితీసాయి అనేది సినిమా కథ. ఈమధ్య కాలంలో 'బలగం' తరువాత సహజసిద్ధమైన కథతో, సన్నివేశాలతో, తెరమీద నటులు కాకుండా అయా పాత్రలు మాత్రమే కనపడే సినిమా ఏదైనా వచ్చింది అంటే అది ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' మాత్రమే అని చెప్పొచ్చు. దర్శకుడు దుష్యంత్ ఒక చిన్న సంఘటన అధారంగా రాసుకున్న కథ వెండితెర మీద అంతే సహజంగా చూపించడంలో సఫలం అయ్యాడు. ఈ సినిమాతో పరిశ్రమకి ఇంకో కొత్త యువ దర్శకుడు పరిచయం అయ్యాడు అనే చెప్పాలి. సమాజంలో అధికులం, డబ్బు, పరపతి, అహంకారంతో విర్రవీగే ఊరి పెద్దమనిషిగా చెలామణి అయ్యే అతనిని బయపడి బతుకుతున్న ఆ ఊరి ప్రజలు, ఓపిక నశించిపోయి ఎదురుతిరిగే కొంతమంది యువకులు, ఇలాంటి కథలు ఎన్నో గ్రామాల్లో జరిగాయి. విన్నాం కూడా. ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' కథ కూడా అటువంటిదే, కొత్తదేమీ కాదు, కానీ దర్శకుడు ఈ కథని చాలా సహజంగా కొత్తగా చూపించాడు. ఇది ఒక ప్రేమ కథ అనుకుంటే పొరపాటే, ఒక యువతి తన ఆత్మభిమానం కోసం పోరాటం చేసే కథ. దర్శకుడు ప్రతీ సన్నివేశాన్నీ ఎక్కడ నాన్చకుండా చాలా చక్కగా సహజంగా చూపించాడు. ముఖ్యంగా రెండో సగంలో భావోద్వేగాలు చాలా ఎక్కువగా ఉంటాయి, ప్రేక్షకుల హృదయాల్ని కట్టి పడేస్తాయి. ఇక ఈ సినిమాకి సంగీతం ఇచ్చిన శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన నేపధ్య సంగీతం సమకూర్చాడు అనే చెప్పాలి. కొన్ని సన్నివేశాలకి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారంటే దానికి ఒక ప్రధాన కారణం శేఖర్ చంద్ర ఇచ్చిన సంగీతం అనే చెప్పాలి. పాటలు, నేపధ్య సంగీతం రెండూ బాగుంటాయి. అలాగే ఛాయాగ్రహణం ఈ సినిమా కథకి అనుగుణంగా ఉంటుంది, ఆ వూరు, ప్రజలు, సన్నివేశాలు సహజంగా కనపడటానికి ఛాయాగ్రహణం ఎంతో ఉపయోగపడింది. పద్మకి రాసిన మాటలు హత్తుకుంటాయి, అలోచింపచేస్తాయి. గ్రామీణ వాతావరణంలో వచ్చిన సినిమాలు వున్నా, ఒక మహిళా పాత్రని ఇంత బలంగా చూపించడం ఈమధ్య కాలంలో ఈ సినిమాలోనే చూపించాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా వైవిధ్యంగా ఉంటాయి, ఒకరికొకరు చంపుకోవటం కాదు పరిష్కారం, మనం చంపితే హంతకుడు అంటారు అనే మాటతో బాగా చూపించాడు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా ఎంతో సహజ సిద్ధంగా, ఎక్కడో ఇలా జరిగే ఉంటుంది అని అనుకునే సంఘటనలతో రాసిన కథ. దర్శకుడు దుష్యంత్ కి పూర్తి మార్కులు, అలాగే నటీనటులు అందరూ ఎంతో సహజంగా నటిస్తూ, ప్రతి సన్నివేశాన్ని ఆకట్టుకునేట్టు చేశారు. ముఖ్యంగా శరణ్య పాత్రకి ఈలలు చెప్పట్లు, సుహాస్ మరో అద్భుతమైన పాత్ర పోషించాడు. మన చుట్టుపక్కల జరిగే సంఘటనలతో మన తెలుగు కథని, భావోద్వేగమైన సన్నివేశాలతో ఎలా ప్రేక్షకుల మెప్పు పొందాలో చూపించిన సినిమా ఇది.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలి
-వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు
-జిల్లా అధికారులతో సమీక్షలో కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో గల ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఖాళీ స్థలాలు ఎన్ని ఎకరాలు ఉన్నాయో రికార్డ్స్ లో ఉండాలని, వాటిపై తనిఖీ చేయాలని, ఆక్రమణలు ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అట్టి భూములను విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే భవనాల నిర్మాణాలకు వినియోగించాలని పేర్కొన్నారు. 'నీటి శుద్ధి నుంచి.. ఇంటింటికీ సరఫరా వరకు' జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో రానున్న వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నీటి శుద్ధి నుంచి మొదలు ఇంటింటికీ సరఫరా వరకు క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలపై ఆరా తీశారు. నీటి సరఫరా, సమస్యల పరిశీలనకు జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. "టెక్స్ టైల్ పార్క్ పై ఆరా'సిరిసిల్ల లోని టెక్స్ టైల్ పార్క్ లో ఎన్ని పరిశ్రమలు అనుమతి పొందాయి? ప్రస్తుతం ఎన్ని కొనసాగుతున్నాయి అనే వివరాలు టెక్స్ టైల్ పార్క్ ఆర్డీడీ అశోక్ రావు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెక్స్ టైల్ పార్క్ లో మొత్తం 116 పరిశ్రమలు అనుమతి పొందాయని, ప్రస్తుతం 62 కొనసాగుతున్నాయని జేడీ తెలిపారు. మిగతా పరిశ్రమలు వివిధ కారణాలతో మూతపడ్డాయని వివరించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర జలాశయం వద్ద చేప పిల్లల పెంపకం, దానికి కావాల్సిన స్థలం, ఇతర అంశాలపై వివరాలు ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గల ప్రతీ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో 2014 నుండి ఇప్పటివరకు ఎన్ని పనులు మంజూరయ్యాయి, అలాగే తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ శివారులో చేపడుతున్న కేంద్రీయ విద్యాలయం నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ఎంత మేరకు నిర్మాణం పూర్తయింది? ఎప్పటివరకు పూర్తి చేస్తారు? అనే వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో క్రిటికల్ కేర్ యూనిట్, క్వార్టర్ల నిర్మాణాలకు కావాల్సిన భూములను సేకరించాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని సిరిసిల్ల ఆర్డీఓను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఎన్.ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధుసూధన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, టెక్స్టైల్ పార్క్ ఆర్డీడీ అశోక్ రావు, మిడ్ మానేర్ ఈఈ జగన్, జౌళి శాఖ ఏడీ సాగర్, ఇంట్రా ఈఈ జానకి, గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, చీఫ్ ప్లానింగ్ అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ సుందర్, మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లయినా హోదాలేదు..ప్యాకేజీ రాలేదు

**విభజన హామీలను నెరవేర్చడంలో విఫలం**
**ఢిల్లీ ఎపి భవన్ వద్ద షర్మిల ధర్నా**

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ యదార్థవాది ప్రతినిధి 02 ఫిబ్రవరి2: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విభజన హామీల అమలులో కేంద్రం పూర్తిగా విఫలం అయ్యిందని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రత్యేకహోదా కోరుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడారు. 'ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తామన్నారు.




తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ మాట చెప్పారు. విభజన చట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదు' అని ప్రశ్నించారు. 'దుగరాజపట్నం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని ప్రధాని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ, ఏపీ ప్రజల తరపున నేను అడుగుతున్నా. ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవో మాయమాటలు చెప్పి.. వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారు' అని షర్మిల విమర్శించారు. ఏపీలో భాజపా ఒక్క ఎంపీ, ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదు. అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. సీఎం జగన్ భాజపాకు గులాంగిరి చేస్తున్నారు. ఏపీ ప్రజలను మోదీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు. కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు వారు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న భాజపా ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదు. అయినప్పటికీ వైకాపా ఎంపీలు ఏమీ చేయలేకపోతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయినా సరే అన్ని అంశాల్లో భాజపాకే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

# చేయూత అంటే ఇదేనా.!

- జనవరి నెల ఆసరా పెన్షన్లు ఇంకెప్పుడిస్తారు
- రూ.రెండు వేలకు బదులు రూ.నాలుగు వేలు ఇస్తామన్నారు.
- కనీసం ఆ రెండు వేల కూడా దిక్కులేదు.
- పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు ఎదురు చూపు.
- కాంగ్రెస్ సర్కారు పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సటైర్లు.




సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయూత అంటే ఇదేనా.. వృద్ధులు వికలాంగులు ఆసరా లేని అభాగ్యులంతా నెలవారీ పెన్షన్ల కోసం ఎదురుచూసే పరిస్థితిని వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఫిబ్రవరి నెల నడుస్తున్నా నేటికీ జనవరి నెలకు సంబంధించిన పెన్షన్లను ఖాతాల్లో ఎందుకు జమ చేయలేదని సిద్దిపేట జిల్లాతో పాటు పలు జిల్లాల్లో పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. "చేయూత" పథకం ద్వారా గత డిసెంబర్ నెల నుండే 4 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని హామీలు తప్ప సమయానికి కనీసం రెండు వేల రూపాయలు కూడా ఇవ్వడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు వందల రూపాయలున్న పెన్షన్ ను రెండు వేల రూపాయలుగా పెంచి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా కల్పించారని గుర్తు చేశారు. ఈ పెన్షన్ డబ్బులతోనే నెలవారీ సరుకులు మందులకు వైద్య ఖర్చులకు ఇతర అవసరాలకు వినియోగించుకున్నారని అన్నారు. ప్రస్తుతం పెన్షన్ డబ్బులు ఆలస్యం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని గడిచిన పదేళ్ళలో పెన్షన్ కోసం లబ్ధిదారులు రోడ్డెక్కి ఆందోళనలు చేసిన సంఘటనలు లేవని కేవలం రెండు నెలల వ్యవధిలోనే పెన్షన్లను సమయానికి ఇవ్వకుండా దాటవేస్తున్నారని తక్షణమే జనవరి ఫిబ్రవరి నెలలకు సంబంధించిన పెన్షన్ రూపాయలను పెన్షన్ దారుల ఖాతాల్లో జమ చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే హరీష్ రావు పత్రిక ప్రకటనలు తెలిపారు

# నాకు ప్రాణభయం ఉంది

**చంపుతామంటూ బెదిరిస్తున్నారు**
**సైబర్ క్రైమ్ పోలీసులకు సునీత ఫిర్యాదు**



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 02: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య అనంతరం న్యాయం కోసం కుమార్తె వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో కీలక మలుపు తిరిగింది. తనకు ప్రాణభయం ఉందంటూ ఆమె కోరారు. తండ్రిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలంటూ హైకోర్టు, సుప్రీం కోర్టుల చుట్టూ సునీత తిరుగుతున్నారు. వైఎస్ వివేకా హత్య జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ సునీత వెనక్కి తగ్గలేదు. ఇటీవల తన సోదరి వైఎస్ షర్మిలను సునీత కలవడం, ఆమెతో పాటు ఇడుపులపాయకు వెళ్లడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పుడు అసలు విషయం ఏంటంటే.. 'చంపేస్తామంటూ' సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారంటూ సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సునీత ఫిర్యాదు చేశారు. ఫేస్‌బుక్‌లో అసభ్యకరమైన పోస్టులతో పాటు తనను, వైఎస్ షర్మిలను 'లేపేస్తాం' అనే విధంగా బెదిరిస్తూ పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 'నా కుటుంబ సభ్యులు రాజకీయాల్లో ఉన్నప్పటికీ నేను నా వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నాను. గత కొన్ని రోజులుగా వర్రా రవీంద్రారెడ్డి అనే వ్యక్తి తన ఫేస్‌బుక్ పేజీలో నా పైన, నా సోదరి షర్మిలపైన అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నాడు. తీవ్ర అభ్యంతరకరమైన, అసహ్యకరమైన రీతిలో పోస్టులు ఉంటున్నాయి. వర్రా రవీంద్రారెడ్డి ఫేస్‌బుక్ పేజీలో మొత్తం షర్మిల, నాపై అనేక అవమానకరమైన పోస్టులు ఉన్నాయి. వర్రా రవీంద్ర రెడ్డి పరిధి దాటి పోస్టులు పెడుతున్నాడు. వర్రా రవీంద్ర రెడ్డి పెట్టే పోస్టులు మా ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉన్నాయి. జనవరి 29న నా సోదరి షర్మిలతో పాటు నేను ఇడుపులపాయ వెళ్లాను. అనంతరం వర్రా రవీందర్ రెడ్డి తన పేజీలో నన్ను చంపేయాలి అని అర్థం వచ్చేట్టు ఒక పోస్ట్ పెట్టాడు. 'అందుకే పెద్దలు అన్నారు శత్రు శేషం ఉండకూడదు లేపేయ్ అన్నాయ్ ఇద్దరినీ ఈ ఎన్నికలకు పనికి వస్తారు' అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టాడు. నా స్నేహితులు నాకు ఫేస్‌బుక్ లింక్ పంపారు. రవీందర్ రెడ్డి ఫేస్‌బుక్ పోస్టులు భయాందోళనకు గురిచేస్తున్నాయి. నా తండ్రి వివేకానంద రెడ్డి హత్య జరిగినప్పటి నుంచి పోరాటం చేస్తున్నాను. నాకు ప్రాణహాని ఉందని పోలీసులకు, సీబీఐ కూడా ఫిర్యాదు చేశాను. రవీందర్ రెడ్డి ఫేస్‌బుక్ పేజీలో మొత్తం నన్ను షర్మిలను, వైఎస్ విజయమ్మను కించపరుస్తూ పోస్టులు ఉన్నాయి. చంపేస్తామంటూ బెదిరింపులకు గురిచేసేలా పోస్టులు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోండి' అంటూ వైఎస్ సునీత తన ఫిర్యాదులో పేర్కొన్నారు.డాక్టర్ వైఎస్ సునీత సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారని సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. తనకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదు చేశారన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు ఫేస్‌బుక్‌లో చంపుతామని పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారన్నారు. పోస్టులు పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారని.. లేపేస్తాం అని అర్థం వచ్చే విధంగా పోస్టులు ఉన్నాయని సునీత ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ తరహా బెదిరింపులు ఎక్కువ అవుతున్నాయని చర్యలు తీసుకోవాల్సిందిగా సునీత కోరినట్లు శిల్పవల్లి వెల్లడించారు.

# 'అబ్ కీ బార్, 400 పార్' అంటే ఖర్గే వ్యాఖ్యలు

## వైరల్‌గా మారిన వీడియో



న్యూఢిల్లీ ఫిబ్రవరి2: కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారంనాడు పార్లమెంటులో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీని పరోక్షంగా ప్రస్తావిస్తూ 'అబ్ కీ బార్, 400 పార్' అంటూ వ్యాఖ్యానించడంతో ఒక్కసారిగా అధికార పార్టీ సభ్యుల్లో నవ్వులు వెల్లివిరిసాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం చిరునవ్వులు చిందించారు. ఇందుకు సంబధించిన వీడియో 'క్లిప్'ను బీజేపీ అధికారికి 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దీంతో ఆ వీడియో ఒక్కసారిగా వైరల్ అవుతోంది.మీకు 330-334 సీట్లతో మెజారిటీ ఉంది. ఈసారి, అది 400కు పైనే కావొచ్చు' అంటూ ఖర్గే పేర్కొనడం ఈ వీడియో క్లిప్‌లో కనిపిస్తోంది. 2019లో 303 సీట్లు గెలుచుకున్న బీజేపీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లకు పైగా గెలుచుకోవాలని పెట్టుకుంది. ఎన్డీయే ప్రభుత్వం సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఇప్పటికే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# విదేశీ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

## కేంద్రమంత్రి జైశంకర్ వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి2: విదేశాల్లో చదువుకునే భారత విద్యార్థుల సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. విదేశీ యూనివర్సిటీల్లో చదువుకునే భారత విద్యార్థులను సమీప భారత ఎంబసీలు, కాన్సులేట్లలో రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నామని కేంద్రం వెల్లడించింది. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులతో నిత్యం భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోంది. యూనివర్సిటీలను, అక్కడి భారతీయ సమూహాలను ఏంబసీ ఉన్నతాధికారులు తరచుగా కలున్తున్నారని కేంద్రం తెలిపింది.పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా.సుబ్రహ్మణ్యం జైశంకర్ సమాధానమిస్తూ.. విదేశాల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని కేంద్రం వెల్లడించింది. వివిధ మార్గాల్లో తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎంఏడీఏడీ పోర్టర్ ఏర్పాటు చేశామని తెలిపింది. ఫోన్ కాల్, ఈ-మెయిల్, సోషల్ మీడియా, నేరుగా వాక్-ఇన్ విధానాల్లో విద్యార్థులు సంప్రదించే వెసులుబాటు ఉంటుందని వెల్లడించింది. విద్యార్థులు చదువుకుంటున్న దేశాల్లో సంక్షోభాలు, విపత్తులు, యుద్ధాలు సంభవించినప్పుడు వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఎయిర్‌లిఫ్ట్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టామని వెల్లడించింది. ఆపరేషన్ గంగ, ఆపరేషన్ అజయ్ వంటివి కొన్ని ఉదాహరణలు అని కేంద్రం తెలిపింది. గత మూడేళ్లలో 23,906 మంది విద్యార్థులను వెనక్కి తీసుకొచ్చామని పేర్కొంది. 2018 నుంచి ఇప్పటి వరకూ విదేశాల్లో చదువుకుంటున్న 403 మంది భారత విద్యార్థులు మృతి చెందిన [redacted] తెలిపింది. అ [redacted]

# రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ: మంత్రి పొన్నం



మెదక్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 02: మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గ తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.. స్కూల్ లో ఉన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో 640 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి క్లాస్ రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి స్కూల్ సమస్యల పై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. స్కూల్ లో వాటర్ ప్లాంట్ మరమత్తుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు స్కూల్ లో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థులు కొంత మంది చెట్ల కింద చదువుతుండడంపై ఆరా దిశారు వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం తో పాటు రెసిడెన్షియల్ స్కూల్స్ కమిషనర్ రమణ బాబు మెదక్ కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో స్కూల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున మంచి ఫలితాలు సాధించాలని పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పాత 35 రెసిడెన్షియల్ స్కూల్ లో తుప్రాన్ స్కూల్ ఒకటి పది సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ప్రతినిధ్యం వహించిన నియోజకవర్గం లో ఉన్న స్కూలు పరిస్థితి చూడడానికి ఆకస్మత్తుగా వచ్చానని అన్నారు. ప్రతీ స్కూల్ లో మార్పులు జరగాలి పాఠశాల భవిష్యత్ రూపు రేఖలు మార్చాలని ఆకస్మికంగా విజిట్ చేసానన్నారు. కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తుప్రాన్ ఆర్డివో జయచంద్ర రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ తహశిల్దార్ విజయలక్ష్మి ఎంపీడీఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫాస్టాగ్ కెవైసి నెలాఖరు వరకు పొడిగింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి2: ఈ - కేవైసీ పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 29 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపింది. గడువు తేదీ తర్వాత కేవైసీ చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని స్పష్టం చేసింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వెబ్‌సైట్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చని తెలిపింది. అంతకుముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHA [redacted] T MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PR [redacted] OM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.